


PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక



విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు నియోజకవర్గ ఇన్‌చార్జులు, మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు

8074596109, 9676747256



ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 57 | ఆదివారం 7, జూన్ 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari




## పదవుల కంటే

# పార్టీనే ముఖ్యం

- యర్రంశెట్టి రూటే సపరేటు
- కష్టార్జితాన్ని ఇష్టంగా ఖర్చు పెడుతున్న జనసైనికుడు
- నాటి నుండి నేటి వరకు పార్టీ బలోపేతానికి కృషి
- కష్టానికి గుర్తింపు ఎక్కడా అని ఆవేదన పడుతున్న అభిమానులు,,
- సముచిత స్థానం కల్పిస్తే పార్టీకి మరింత బలంగా మారే అవకాశం

ఏపీ బ్యూరో(ప్రజా సీమ) : కొందరు కష్టపడకుండానే పార్టీలలో పదవులు అనుభవిస్తూ అధినేతల దగ్గర బిల్డప్పులు కొడుతూ రూపాయి ఖర్చు పెట్టకుండా కోట్ల రూపాయలను సంపాదిస్తుంటారు. చాలామంది పార్టీకి పనిచేయడం కంటే పార్టీని అడ్డుపెట్టుకొని అధికారాన్ని, అవకాశాన్ని చూసుకొని కావలసిన అంత దాచుకుంటారు. అయితే కొందరు మాత్రమే తనకు ఇష్టమైన పార్టీ కోసం, అధినేత కోసం రెక్కలు ముక్కలు చేసుకుని కష్టపడుతూ వచ్చిన ఆదాయంలో పార్టీకి ఖర్చు పెడుతూ, పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తూ, తన కష్టానికి గుర్తింపు లభించకపోయినా చిరునవ్వుతో పార్టీ మంచి కోసం మరింత కష్టపడదామనే నాయకులు కొందరు ఉంటారు. అలాంటి వారిలో రైల్వే కోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలానికి చెందిన యర్రం శెట్టి హరిబాబు రాయల్ ఒకరు. జనసేన పార్టీలో జనసేన సేనాని పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పార్టీ బలోపేతమే లక్ష్యంగా గల్ఫ్ దేశమైన కువైట్లో పనిచేస్తూ అటు గల్ఫ్



లోను ఇటు తన సొంత మండలం పెనగలూరు లోను, నియోజకవర్గంలోనూ, పార్లమెంటు పరిధిలోను తనకు చేతనైనంత ఖర్చు పెడుతూ జనసేన బలోపేతానికి కృషి చేస్తున్నారు. ఎవరైనా కువైట్ దేశానికి వెళ్లి ఇక్కడ జనసేన అంటే ఎవరు అంటే ప్రతి ఒక్కరి నోట వచ్చే మాట యర్రం శెట్టి హరిబాబు రాయల్. అలాగే పెనగలూరు మండలంలో కూడా జనసేన అంటే మొదట గుర్తుకు వచ్చే పేరు అతనిదే. అయితే తాను ఎంతో కష్టపడి సంపాదించిన సొమ్మును అనేక సంవత్సరాలుగా జనసేనకు ఖర్చు పెడుతూ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ నిస్వార్ధంగా జనసేన బలోపేతానికి కృషి చేస్తున్న నిజమైన జనసేన నాయకునిగా హరిబాబు రాయల్ కి ప్రత్యేక గుర్తింపు ఉంది.

### కష్టం సరే ఫలితం ఎక్కడ?

జనసేన కోసం నిజాయితీగా పని చేస్తూ ప్రతిక్షణం పార్టీ బలోపేతానికి గల్ఫ్ ప్రాంతంలోనే కాకుండా రైల్వే కోడూరు నియోజకవర్గంలో కూడా నిరంతరం కష్టాన్ని, కాలాన్ని ఖర్చుపెడుతున్న యర్రం శెట్టి హరిబాబు రాయల్ కు కష్టానికి తగ్గ ఫలితం రాలేదని అసంతృప్తి అతని కార్యక్రమాలు చూసిన వారికి గాని, అతనితో కలిసి జనసేనలో ముందుకు సాగుతున్న వారికి మనసులో మెదులుతుంది. ఎందుకంటే ఎంతోమంది జనసేనలో రూపాయి ఖర్చు లేకుండా మాటలు చెప్పి పదవులు సంపాదిస్తూ పెత్తనం చేస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో అనేక సంవత్సరాలుగా జనసేన కోసం కష్టపడుతున్న నిజమైన వ్యక్తులకు పార్టీలో గాని, నామినేటెడ్ పదవులు కానీ అందిస్తే పార్టీకి మరింత ఉత్సాహంతో పని చేస్తారు కానీ, అలా కాకుండా పనిచేస్తున్నారు కదా అని వారికి మాటలు చెబుతూ వారికి తగిన గుర్తింపు ఇవ్వకపోతే మాత్రం కచ్చితంగా జనసేనలో మంచి నాయకులు అసంతృప్తికి గురయ్యే అవకాశం మెండుగా ఉంది. ఎందుకంటే చాలామంది పనిచేయకుండా ఫోటోలకు ఫోజులిస్తూ అధినేత దృష్టిలో పడాలని నిరంతరం ప్రయత్నాలు సాగిస్తుంటే, తనకు నచ్చిన పార్టీ, తనకు నచ్చిన నాయకుని కోసం ఎక్కడో గల్ఫ్ ప్రాంతంలో కష్టపడి సంపాదించుకుంటున్న సొమ్మును ఎటువంటి స్వార్ధం లేకుండా ఖర్చు పెడుతున్న హరిబాబు రాయల్ లాంటి వ్యక్తులకు జనసేనలో గుర్తింపు లభిస్తే మాత్రం భవిష్యత్తులో మంచి నాయకుడిని జనసేన కు లభించే అవకాశం ఉంది.





### అక్కడ ఇక్కడ అదే పని

గల్ఫ్ దేశంలో నైనా, సొంత నియోజకవర్గంలోనైనా హరిబాబు రాయల్ కు తెలిసిన పని ఒక్కటే. నిరంతరం జనసేన కోసం కష్టపడడం, గ్రామాలలో జనసేనకు మంచి మద్దతు లభించేలా పనులు చేయడం, యువతను ఆకర్షించేలా క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం, ఆపదలో ఉన్న వారిని జనసేన తరపున ఆదుకోవడం ఇలా ఒకటేమిటి జనసేన పేరు పెట్టి తన కష్టార్జితాన్ని నిరంతరం ఏదో ఒక రూపంలో ప్రజలకు అందజేస్తున్నారు. ప్రజలకే కాదు రైల్వే కోడూరు నియోజకవర్గంలో జనసేన పార్టీ కి నిరంతరం సైనికుడిగా పని చేస్తూ నేడు కాకపోతే రేపు తనకు అవకాశం లభిస్తే ఖచ్చితంగా జనసేన పార్టీ బలోపేతానికి మరింతగా కృషి చేస్తానని తన పని తాను చేసుకు పోతున్నారు. మరి జనసేన కోసం ఎంతో కష్టపడుతున్న ఆయన కష్టాన్ని అధిష్టానం గుర్తిస్తుందో లేదో వేచి చూడాలి. ఒకవేళ జనసేన అధినాయకత్వం హరిబాబు రాయల్ లాంటి వ్యక్తులకు సరైన గుర్తింపు ఇస్తే మాత్రం ప్రతి సామాన్య కార్యకర్త జనసేన వైపు గర్వంగా తలెత్తి తిరిగేలా ముందడుగు వేస్తారు.



# ఆయిల్ పామ్ ప్లాంటేషన్ క్షేత్ర స్థాయి పరిశీలన

## -ఉద్యాన అధికారి- జయ భరత్ రెడ్డి





సిద్ధవటం (ప్రజా సీమ) : సిద్దవటం మండలంలోని శుక్రవారం ఉదయం జ్యోతి,వంతాటిపల్లి గ్రామాలలో జరిగిన ఆయిల్ పామ్ ప్లాంటేషన్ ని క్షేత్ర స్థాయిలో పరిశీలించి రైతుల నుండి అభిప్రాయాన్ని తెలుసుకున్నారు బద్వేల్ డివిజన్ ఉద్యాన అధికారి జయ భరత్ రెడ్డి.జ్యోతి గ్రామం లోని భార్గవ్ రెడ్డి మరియు వంతటిపల్లి గ్రామం లోని రాజ శేఖర్ రెడ్డి మరియు రవి శేఖర్ రెడ్డి ఆయిల్ పామ్ మొక్కలని పరిశీలించి యూరియా ఏ 220 గ్రా ం సూపర్ ఏ 550గ్రా ం పోటాష్ ఏ 166గ్రాం మెగ్నీషియంఏ125 గ్రా ం బోరాన్ ఏ 12 గ్రా ఒక్కో మొక్కకి అందచేయాలని తెలిపారు.ఆయిల్ పామ్ మొక్కల మధ్య లో పచ్చి రొట్టె ఎరువు విత్తనాలు చల్లుకుని పూత రాక ముందు భూమిలో కలియదున్నాలి.జూన్ -జులై మాసాలలో తొలకరి వర్షాల తర్వాత అంతర పంటలు గా కూరగాయలు, దోస,వేరు శనగ తదితర పంటలు వేసుకోవచ్చని తెలిపారు. ఉద్యాన అధికారి మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అందించే సబ్సిడీల గురించి వివరించారు మరియు ఆయిల్ పామ్ తక్కువ ఖర్చు, తక్కువ కూలీలతో సాగు చేసి అధిక ఆదాయం పొందవచ్చు అని రైతులకు వివరించారు.ఉద్యానశాఖ వారు ఒక హెక్టార్ కు 29000/- విలువ చేసే శీఅశ్రీ పామ్ మొక్కలు ఉచితంగా అందచేస్తున్నారు. ఒక హెక్టార్ కు ఒక సంవత్సరానికి ఎరువులు,పురుగు మందుల యాజమాన్యం కొరకు 5250/- మరియు అంతర పంట వేస్తే 5250/- రాయితీ ఇవ్వబడునని తెలిపారు. ఒక్కో రైతు కి గరిష్టంగా 10 హెక్టార్లు వరకు వర్తిస్తుందని తెలిపారు.డ్రిప్ కొరకు సంబంధిత రైతు సేవా కేంద్ర సహాయకులను సంప్రదించాలని తెలిపారు.ఈ సందర్భన లో రియా ఆగ్రో జిల్లా మేనేజర్ హరీష్,ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ ధర్మ , రైతు సేవా కేంద్ర సహాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు దోహదం

## - వేసవి విజ్ఞాన శిబిరం ముగింపులో వక్తలు వెల్లడి

## - గ్రంథాలయ అధికారిణిచే ఉపాధ్యాయులు,అతిథులకు ఘనసన్మానం






మదనపల్లె (ప్రజా సీమ) : గ్రంథాలయ పఠనంతో విజ్ఞాన వికాసం లభిస్తుందని వక్తలు పేర్కొన్నారు. శనివారం గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంత కుమారి ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన శిబిరం అట్టహాసంగా ముగిసింది.ఈ కార్యక్రమానికి ఆర్.ఎం.ఓ డాక్టర్ రాధిక,టీఎస్ఏ కృష్ణమూర్తి, జనార్ధన్ రెడ్డి,వై.ఎస్.ముని రత్నమయ్య,కామకోటి ప్రసాద్ రావు,గొల్లపూడి తిరుపతి రావు,విశ్రాంత ఉపాధ్యాయులు రెడ్డెప్ప, హేమలత, డాక్టర్,భవాని దేవి,లింగాల యుగం ధరాచారి,పి.ఎం. నాగరాజు, నంద కిశోర్,జగన్మో హన్, చక్రవర్తి,విద్యాసాగర్ సిబ్బంది జయమ్మ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆర్.ఎం. ఓ డాక్టర్ రాధిక మాట్లాడుతూ ప్రస్తుతం సెల్ ఫోన్,టివి,సామాజిక మాధ్యమాలకు అలవాటు పడి విద్యార్థులు పుస్తక పఠనాన్ని వదిలేస్తున్నారన్నారు. గ్రంథాల యాలలో అనేక రకాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని,గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుంటే మేథోసంపత్తిని పెంపొందించుకోవడంతోపాటు ఉద్యోగ సాధన సులభతరమవుతుందన్నారు.అనంతరం వై.ఎస్ మునిరత్నం,జనార్ధన్ రెడ్డిలు మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాల గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రెడ్డివారి గురవారెడ్డి ఆదేశాల మేరకు ఏప్రిల్ 28 నుండి జూన్ 6వరకు గ్రంథాలయ వేసవిజ్ఞాన శిబిరం అద్భుతంగా సాగిందన్నారు.స్పోకెన్ ఇంగ్లీష్,వ్యాసరచన, డ్రాయింగ్,యోగా, చిత్రలేఖనం,మానవతా విలువలు వంటి అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు.

నాడు గాడిచర్ల హరిసర్వోత్తమరావు గ్రంథాలయ ఉద్యమానికి శ్రీకారం చుట్టారని,నేడు గ్రంథాలయ అభివృద్ధికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.వేసవిజ్ఞాన శిబిరాన్ని విజయవంతంగా పూర్తి చేసిన గ్రంథాలయ అధికారిణి వసంత కుమారిని అభినందిస్తూ,సహకరించిన విద్యార్థులు వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.ఇందులో భాగంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.అనంతరం వేసవి విజ్ఞాన శిబిరంలో భాగస్వాములైన ఉపాధ్యాయులు,అతిథులను గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంతకుమారి శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# కలెక్టర్ ఆదేశాలు పాటించండి

## -అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటాం -సీఐ వెంకటేశ్వర్లు హెచ్చరిక



సిద్ధవటం( ప్రజా సీమ):పెన్నానది పరివాహ ప్రాంతాలలో ఇసుక అక్రమ రవాణా పాల్పడితే కఠినమైన చర్యలు తప్పవని గృహ నిర్మాణా పనులకు అవసరమైతే అనుమతులు తీసుకొని ఇసుక రవాణా చేసుకోవాలని సీఐ వెంకటేశ్వర్లు హెచ్చరించారు ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రమైన సిద్ధవటం పోలీస్ స్టేషన్లో శనివారం మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం జూన్ 1 నుండి అక్టోబర్ 15 వరకు పెన్నానదీ తీర ప్రాంతాలలో ఇసుక రవాణా చేయకూడదని రాష్ట్ర ప్రభుత్వం ఇసుక అనుమతులు ఇచ్చిన చోట డంపింగ్ ఇసుక మాత్రమే రవాణా చేసుకోవాలని సూచించారు అనుమతులు ఉన్న ఇసుక రవాణా వాహనాల యజమానులు ఇసుక వాహనంపై పట్టకట్టుకొని తీసుకెళ్లాలని సిద్ధవటం, మూలపల్లి, మాచుపల్లి, గాండ్లపాలెం, లింగంపల్లి, జ్యోతి, తదితర పెన్నా పరివాహ గ్రామాల్లో అనుమతులు లేకుండా ఇసుక రవాణా పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని సిఐ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిద్ధవటం మండల ఎస్సై హారిక, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

# గ్రామాలలో క్రీడా స్ఫూర్తిని నింపేందుకే క్రికెట్ పోటీలు

## -గ్రామీణ స్థాయి ప్రతిభను రాష్ట్ర స్థాయికి అందిస్తాం

## -క్రీడలతో శారీరిక,మానసిక ఉల్లాసం

## -గెలుపోటములను సమానంగా తీసుకున్నప్పుడే భవిష్యత్తు బాగుంటుంది

## - తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు









వీరబల్లి(ప్రజా సీమ) గ్రామాలలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు, గ్రామీణ ప్రతిభ రాష్ట్ర స్థాయికి తీసుకు వెళ్లేందుకే క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నామని,క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు,మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, గెలుపు ఓటములను సమానంగా తీసుకున్నప్పుడే భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను సులువుగా అధికమించవచ్చని రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు.శనివారం నాడు వీరబల్లె మండలం నందు స్థానిక జడ్పీ హైస్కూల్ నందు జెఎంఆర్ మెగా యూత్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి టోర్నమెంట్ కార్యక్రమాన్ని జగన్ మోహన్ రాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలనీ,పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని,క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరు గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలని, క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని జగన్ మోహన్ రాజు తెలిపారు. గ్రామీణ స్థాయి నుండి ఎంతోమంది గొప్ప గొప్ప క్రీడాకారులు రాష్ట్రానికి దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారని, గ్రామాలలో క్రీడలతో గ్రామాల మధ్య మంచి సంబంధాలు, క్రీడా స్ఫూర్తితో పాటు పోటీ తత్వాన్ని నెలకొల్పేలా ఈ క్రీడా పోటీలు ఉంటాయని, అలాగే క్రీడలతో గ్రామాలలో మంచి వాతావరణం నెలకొనేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలియజేశారు. ప్రతి క్రీడాకారుడు ప్రతి టీం గెలుపు కోసం కృషి చేయాలని, ఒకవేళ ఓటమి ఎదురైతే రెష్టించిన ఉత్సాహంతో తిరిగి గెలిచేందుకు కృషి చేస్తే భవిష్యత్తులో ఏ రంగంలోనైనా క్రీడా స్ఫూర్తి ఉన్న వ్యక్తులు ముందంజలో ఉంటారని ఆయన తెలియజేశారు.అంతకుముందు టోర్నమెంట్ ను ప్రారంభించి సరదాగా కాసేపు క్రికెట్ ఆడుతూ క్రీడాకారులను చమర్తి అబ్బురపరిచారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట పార్టీ ముఖ్య నాయకులు,యువత,టోర్నమెంట్ ఆర్గనైజర్లు ,క్రీడాకారులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఊటుకూరు అంకాలమ్మ తిరునాళ్ల లో పాల్గొన్న యల్లటూరు

## - ఆత్మీయంగా స్వాగతం పలికిన ఊటుకూరు గ్రామ ప్రజలు







రాజంపేట(ప్రజా సీమ):రాజంపేట మండలం ఊటుకూరు గ్రామంలో రెండురోజులుగా జరుగుతున్న శ్రీ శ్రీ శ్రీ అంకాలమ్మ తిరునాళ్లకు రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ ఇన్చార్జి యల్లటూరు శ్రీనివాస రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఊటుకూరు గ్రామ నాయకులు పెడకాల సుధాకర్, గ్రామ యువత ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, యువత, జనసేన నాయకులు, గ్రామస్తులు ఆయనకు రాజంపేట పాత బస్టాండ్ నుండి భారీగా జన సమూహంతో బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. మేల తాళాలు, బాణాసంచాలు, పూల వర్షాల మధ్య భారీ క్రేన్ సహాయంతో గజమాలను వేసి ఆయనకు అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం ఆయన అంకాలమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఐశ్వర్యాలతో జీవించాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఏడూ అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఇలాంటి తిరునాళ్ల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో సంప్రదాయాలు సంస్కృతి ఆధ్యాత్మిక విలువలను పరిరక్షించి సామాజిక ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర మైనార్టీ సెల్ సమావేశం.

## - పాల్గొన్న వైసీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి సుంకేసుల రఫీ.



రైల్వే కోడూరు /తాడేపల్లి ( ప్రజా సీమ) విజయవాడ తాడేపల్లిలోని వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో శనివారం రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణ రెడ్డి మరియు రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు వి ఖాదర్ బాషా ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో పార్టీ బలోపేతం, మైనార్టీల సంక్షేమం, రానున్న రాజకీయ కార్యక్రమాలు, గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ కార్యకలాపాల విస్తరణపై నాయకులు చర్చించారు. మైనార్టీ వర్గాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు నియోజకవర్గం నుంచి రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి సుంకేసుల. రఫీ, కోడూరు నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ అబ్దుల్ రవూఫ్, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షేక్ అబ్దుల్ ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

# మైక్రోసాఫ్ట్ కంపెనీని సందర్శించిన మిట్స్ యూనివర్శిటీ బృందం

## - ఆసక్తిగా సాగిన విద్యార్థుల ఇండస్ట్రియల్ విజిట్






మదనపల్లె (ప్రజా సీమ) : మదనపల్లె సమీపంలో గల (మదనపల్లి ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (డేటా సైన్స్) విభాగం ఆధ్వర్యంలో బి.టెక్ మొదటి సంవత్సరం డేటా సైన్స్‌కు చెందిన 90 మంది విద్యార్థులు మరియు అధ్యాపకుల బృందం కలిసి ఇండస్ట్రియల్ విజిట్‌లో భాగంగా శనివారం బెంగళూరులోని ప్రతిష్టాత్మక ఐ.టి సంస్థ అయిన మైక్రోసాఫ్ట్ కంపెనీని సందర్శించారని వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు.విద్యార్థులకు పరిశ్రమ అనుభవం మరియు పరిశోధనలపై అవగాహన అందించడమే ఈ విజిట్ ప్రధాన లక్ష్యంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు నాన్సీ రవాలియా మరియు ఎస్.పృథ్వీలు డేటా అనలిటిక్స్,కృత్రిమ మేధస్సు (ఎఐ),క్లౌడ్ టెక్నాలజీలు వంటి తాజా సాంకేతిక పరిజ్ఞానాలపై అవగాహన మరియు ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించారు.అలాగే మైక్రోసాఫ్ట్ సంస్థలో కొనసాగుతున్న పరిశోధనలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు.కృత్రిమ మేధస్సు,మెషిన్ లెర్నింగ్,డేటా సైన్స్,క్లౌడ్ కంప్యూటింగ్,సైబర్ సెక్యూరిటీ,బిగ్ డేటా అనలిటిక్స్,నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్,క్వాంటం కంప్యూటింగ్ వంటి అత్యాధునిక రంగాల్లో మైక్రోసాఫ్ట్‌లో విస్తృత స్థాయిలో పరిశోధనలు జరుగుతున్నాయని తెలిపారు.విద్యార్థులు నూతన జెనెరేటివ్ ఏ.ఐ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకొని,భవిష్యత్ కెరీర్‌కు అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం ద్వారా ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్.ఎం.కిరణ్ కుమార్,మంజుల,విద్య శ్రీ మరియు భార్గవ కృష్ణ అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కురబలకోటలో ఘనంగా ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరం

## - ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపిడిఓ,ఎంఈఓ

## - ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం





మదనపల్లె (ప్రజా సీమ) : కురబలకోట శాఖ గ్రంథాలయంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాల గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రెడ్డివారి గురవారెడ్డి ఆదేశాల మేరకు ఏప్రిల్ 28న ప్రారంభమైన వేసవి శిక్షణ శిబిరం తరగతులు ఘనంగా ముగిశాయి.శనివారం గ్రంథాలయ అధికారి బి.చంద్రశేఖర్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఉచిత సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకలకు ఎంపిడిఓ గంగయ్య,ఎంఈఓ ద్వారకనాథ్,జడ్పీ హైస్కూల్ క్రాఫ్ట్ ఉపాధ్యాయురాలు నాగమణిలు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూబాల్యం నుండే పిల్లలకు,పుస్తక పఠనం పట్ల అసక్తిని పెంపొందించడానికి వేసవి విజ్ఞాన శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు.సమ్మర్ క్యాంపుకు విద్యార్థులు,పిల్లలు,గ్రంథాలయానికి రావడం ద్వారా వారికి గ్రంథాలయం పట్ల సదాభిప్రాయం ఏర్పడి,పుస్తక పఠనం పట్ల ఆసక్తిని కొనసాగిస్తారని అభిప్రాయపడ్డారు.అంతేకాకుండా భవిష్యత్తులోనూ వారు పుస్తకపఠనం కోసం గ్రంథాలయ సందర్శన కొనసాగించే అవకాశంఉంటుందన్నారు.ఈ క్యాంపు ద్వారా పిల్లలకు ఇంగ్లీష్ గ్రామర్,బుక్స్ రీడింగ్,స్పోకెన్ ఇంగ్లీష్,మ్యాథ్స్,సైన్స్,సోషల్,డ్రాయింగ్,పేపర్ క్రాఫ్ట్,యోగ, జీకే గురించి,మ్యూజికల్ చైర్స్ మొదలగు అంశాలపై శిక్షణ ఇవ్వడం పట్ల గ్రంథాలయ అధికారి చంద్రశేఖర్ ను మరియు ఉపాధ్యాయులను అభినందించారు.అనంతరం 40 రోజులపాటు జరిగిన సమ్మర్ క్యాంపులో పాల్గొన్న విద్యార్థులకు ముఖ్య అతిథులు చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి బి.చంద్రశేఖర్ నాయక్,రిసోర్స్ పర్సన్ నవ్య శ్రీ,గ్రంథాలయ సిబ్బంది పద్మావతమ్మ,విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన మండల తాసిల్దార్ కు ఘనంగా సత్కరించిన టిడిపి నేతలు




సిద్ధవటం( ప్రజా సీమ) :నూతన మండల తాసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన విజయ్ కుమార్ ను మండలంలోని పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేట గ్రామ సచివాలయంలో శనివారం టిడిపి యువ నేతలు తుర్ర ప్రతాప్ నాయుడు,నాగం నరసింహారెడ్డి శాలువతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా తాసిల్దార్ విజయ్ కుమార్ మాట్లాడుతూ పెద్దపల్లి గ్రామపంచాయతీ స్పెషల్ అధికారిగా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానని రెవిన్యూ భూ సమస్యల పరిష్కారం కోసం కృషిచేసి అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ సుధీర్, టిడిపి నేతలు తుర్ర ప్రతాప్ నాయుడు,నాగం నరసింహారెడ్డి పాల్గొన్నారు

# పట్టణంలో తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు

## - ఎమ్మెల్యే షాజహాన్ బాషా వెల్లడి

## - కొత్తిండ్లు పంచాయతీలో తాగునీటి బోరు ప్రారంభం





మదనపల్లె (ప్రజా సీమ) : వేసవిని దృష్టిలో పెట్టుకుని త్రాగునీటి ఎద్దడిని కోసం ప్రత్యేకంగా దృష్టి సారించడం జరిగిందని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా అన్నారు.శనివారం కొత్త ఇండ్లు పంచాయతీలో రెండు రోజుల క్రితం వేసిన బోరుబావికి మోటారు బిగించి నేడు ఎమ్మెల్యే షాజహాన్ బాషా చేతులు మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎక్కడా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతోందని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో కొత్తఇండ్లు పంచాయతీలో రెండు రోజుల క్రితం కొత్తగా వేయించిన బోరును ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు.కొత్తఇండ్లు పంచాయతీలో ప్రజలకు తాగునిటీ సమస్య పరిష్కరించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టామన్నారు.అదేవిధంగా ప్రజల విజ్ఞప్తి మేరకు మౌలిక సదు పాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మాకినేని చంద్రశేఖర్,దొరస్వామి నాయుడు,తాళ్లగిరి,లక్ష్మీపతి,జెసిబి వేణు,రమేష్ రెడ్డి,నయాజ్,రెడ్డి రాయల్,పెద్దఎత్తున తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# దేశం గర్వించదగ్గ ఉద్యమ నాయకుడు చంద్ర రాజేశ్వరరావు

## - సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు ప్రశంసలు



మదనపల్లె (ప్రజా సీమ) : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అన్నమయ్య జిల్లా సమితి ఆధ్వర్యంలో సిపిఐ అగ్ర నేత,మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వరరావు 112వ జయంతిని శనివారం ఎస్టీయు భవన్ మదనపల్లె నందు జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు,జిల్లా కార్యదర్శి పి.మహేష్,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోపు కృష్ణప్పలు,చంద్ర రాజేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ రాజేశ్వర రావు 1914 కృష్ణాజిల్లా చల్లపల్లి ప్రాంతంలో చంద్ర రాజేశ్వరరావు జన్మించారని,ఆయనను సహచరులంతా సి.ఆర్ అని ఆప్యాయంగా పిలిచే వారని తెలిపారు.80 సంవత్సరాలపాటు సి.ఆర్ తన జీవితకాలంలో ఆరు దశాబ్దాలకుపైగా స్వాతంత్ర్య పోరాటంలో,ప్రజాసేవలో కొనసాగిన గొప్ప నేత అని కొనియాడారు.1934లో పుచ్చలపల్లి సుందరయ్య తదితర నాయకులతో కలిసి దున్నేవాడికే భూమి కావాలనే నినాదంతో దేశ వ్యాప్త ఉద్యమాలకు పిలుపునిచ్చిన గొప్ప నేత సి.ఆర్ అని కొనియాడారు.1968లో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల వ్యవసాయ కార్మికులను సంఘటిత పరిచి భారత్ ఖేత్ మజ్దూర్ యూనియన్ (బీకేఎంయు) నిర్మాణం చేసి జమీందారుల వద్ద భూస్వాముల దగ్గర అన్యాక్రాంతమైన లక్షలాది ఎకరాల భూములను పోరాటాల ద్వారా వ్యవసాయ కార్మికులకు దక్కించిన గొప్ప వ్యక్తి అన్నారు.సిఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లి మన దేశంలో,రాష్ట్రంలో ఏలూరు జిల్లాలో పార్టీ పటిష్టం చేయాలని పిలుపునిచ్చారు.సి.ఆర్.బాబ్రీ మసీదు కూల్చివేతను నిరసిస్తూ,ఆర్.ఎస్.ఎస్ శక్తుల మతోన్మాదానికి వ్యతిరేకంగా ధైర్యంగా పోరాటాలు చేసిన ఉద్యమ నేత సి.ఆర్ అని కొనియాడారు.ఆయన చేసిన పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తు ఉద్యమాలలో పాల్గొనాలని అదే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని పేర్కొన్నారు.పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం అనేక పోరాటాలు చేసిన కమ్యూనిస్టు పార్టీ నాయకుడు చంద్ర రాజేశ్వరరావు గొప్ప నాయకుడని కొనియాడారు.ఆయన చేసిన పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని ఉద్యమాలలో పనిచేయడం ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళిని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టి.జనార్ధన్ కె.మురళి,టి.ఎల్ వెంకటేష్,కోటేశ్వరరావు,మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

## -మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకున్న ఎస్ఐ హారిక



సిద్ధవటం( ప్రజా సీమ) :అక్రమ మద్యం విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్న వ్యక్తిని ఎస్ఐ హారిక అదుపు లోకి తీసుకొని మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు మండలంలోఖాజీ పల్లె గ్రామానికి చెందిన ఆవుల చిన్నయ్య అనే వ్యక్తి అక్రమ మద్యం విక్రయిస్తున్నట్టు మాకు రాబడిన సమాచారం మేరకు నిందితుని గృహంలో దాడులు చేయగా 22 అక్రమ మద్యం స్వాధీనం చేసుకుని శుక్రవారం కేసు నమోదు చేశామని ఎస్సై హారిక స్థానిక పోలీస్ స్టేషన్ నందు శనివారం విలేకరుల సమావేశంలో తెలిపారు తెలిపారు మద్యం విలువ 2170/రూ అవుతుందని ఆమె తెలిపారు అక్రమ మద్యం కోడిపందేలు గంజాయి వంటి మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠినమైన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు

# శ్రీ శ్రీ శ్రీ కోదండ రామునికి ప్రత్యేక పూజలు



సిద్ధవటం (ప్రజా సీమ) :మండల కేంద్రమైన సిద్ధవటం దిగువపేట గ్రామంలో వెలిసిన శ్రీ కోదండ రామాలయంలో శనివారం ఉత్సవమూర్తుల విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా శనివారం అక్కిశెట్టి వెంకటరత్నం, ధర్మపత్ని కృష్ణకుమారి మాట్లాడుతూ కోదండ రామాలయం మొదటి వార్షికోత్సవ సందర్భంగా స్వామి అమ్మవార్లకు గణపతి పూజ, కుంకుమార్చన అభిషేకాలు వంటి విశేష పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించామని రాత్రికి కళాకారులచే ప్రత్యేక కోలాటాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో రిటైర్డ్ పంచాయతీ రాజ్ ఏఈ సుబ్రమణ్యం రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి వెంకటసుబ్బయ్య, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# చిట్వేల్ నూతన తహసీల్దార్‌గా ఎస్.వి. నరసింహారావు




చిట్వేలి(ప్రజా సీమ)తిరుపతి జిల్లా కలెక్టర్ , జిల్లా మేజిస్ట్రేట్ వారి ఉత్తర్వుల మేరకు, ఇప్పటివరకు కలెక్టరేట్, తిరుపతి సి–సెక్షన్ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఎస్.వి. నరసింహారావు చిట్వేల్ మండల తహసీల్దార్‌గా బదిలీపై నియమితులై శనివారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలకు రెవెన్యూ సేవలను పారదర్శకంగా, వేగవంతంగా అందించేందుకు కృషి చేస్తామని, భూ సంబంధిత సమస్యలు, పౌర సేవలకు సంబంధించిన దరఖాస్తులను నిర్దేశిత గడువులో పరిష్కరించే విధంగా ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది నూతన తహసీల్దార్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.

PRGI Regd. No : APTEL/26/A0819
నేటిపత్రిక
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక



# గ్రామకంఠం,డీకేటి భూములకు రిజిస్ట్రేషన్

## - మదనపల్లె నుంచి రూ.85.65 కోట్లు ఆదాయం
## - సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సేవలు భేష్
## - డీఐజి రామలక్ష్మి పట్నాయక్ ప్రశంసలు



మదనపల్లె (ప్రజా సీమ) : గ్రామకంఠం భూములకు,పదేళ్లు అనుభవంలో ఉన్న డీకేటి పట్టా ఉన్న భూములకు రిజిస్ట్రేషన్ ప్రక్రియను చేపడుతున్నట్లు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ డిఐజి రామలక్ష్మీ పట్నాయక్ తెలిపారు.శనివారం ఆమె మదనపల్లె సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సందర్శించారు.రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ జీవో నెంబర్ 297 ద్వారా గ్రామకంఠం భూములకు,జీవో నెంబర్ 306 ద్వారా పదేళ్ల అనుభవం ఉన్న డీకేటి పట్టా ఉన్న భూములకు రిజిస్ట్రేషన్ చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ సదవకాశాన్ని రైతులు,డీకేటి పట్టా కలిగిన అర్హులు వినియోగించుకొని తమ భూములకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలియజేశారు.మదనపల్లె సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సేవలన్నీ పారదర్శకంగా జరుగుతున్నాయని,ఎలాంటి ఫిర్యాదులు అందలేదని ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు.సబ్ రిజిస్ట్రార్ గురుస్వామి పనితీరు వల్ల రాష్ట్ర ఖజానాకు ఏడాదిలో రూ.85.65 కోట్లు జమ చేసినట్లు వివరించారు.ప్రతినెల సరాసరిన రూ.6 కోట్ల రిజిస్ట్రేషన్లు నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.వివాదాస్పద స్థలాలకు రిజిస్ట్రేషన్లు చేయకుండా గురుస్వామి చాలా స్పష్టంగా పనిచేస్తున్నారని ప్రశంసించారు.నాసిక్ నుంచి స్టాంప్స్ రావాల్సి ఉందని,అవసరమైన మేర స్టాంపులను తెప్పించుకోవడానికి చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రిజిస్ట్రేషన్ శాఖ నుంచి పారదర్శక సేవలు అందిస్తున్నామన్నారు.ఈ సందర్భంగా స్టాంప్ వెండర్స్ డీఐజీ రామలక్ష్మి పట్నాయక్ ను కలిసి శాలువాతో సత్కరించి మిఠాయిలు తినిపించారు.అదేవిధంగా సబ్ రిజిష్టార్ గురుస్వామిని సన్మానించారు.

# వైసీపీ కార్యకర్తకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి



రైల్వే కోడూరు ( ప్రజా సీమ ): రైల్వే కోడూరు పట్టణం రంగనాయకుల పేటకు చెందిన యువ నాయకులు లక్ష్మీపతి జన్మదిన సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేసిన రాష్ట్రం ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యు లు, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి సత్కరించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆర్వి రమణ, ఎంపిటిసి నూక మహేశ్వర్ రెడ్డి, కృష్ణారెడ్డి రెడ్డి, గంధం చంద్ర ,కంభం శ్రీనివాసులు రెడ్డి , ఓబనపల్లి మణి, మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ ( సర్ ) కోసం ఇంటింటికి బిఎల్ఓ లు

## -సిద్దవటం తహసీల్దార్ విజయ్ కుమార్



సిద్దవటం( ప్రజా సీమ ):ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ( సర్ ) కోసం ఇంటింటికి బిఎల్ఓ లు రానున్నారని ప్రజలు సహకరించాలని సిద్దవటం తహసీల్దార్ విజయ్ కుమార్ తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు 2002 ఓటర్ జాబితాను 2025 ఓటర్ జాబితాతో మ్యాపింగ్ చేయడం జరుగుతుందన్నారు. సిద్దవటం మండలంలో 31,366 ఓట్లు ఉండగా ఇప్పటి వరకు 62.5 శాతం మ్యాపింగ్ పూర్తయ్యిందన్నారు. మండలవ్యాప్తంగా ఈ నెల 15 నుంచి వచ్చే నెల 14 వరకు ఇంటింటికి బిఎల్ఓ లు వచ్చి ఎన్యుమరేషన్ ఫామ్ తో అర్హులైన ఓటర్లను మ్యాపింగ్ చేయడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాలు వయసు ఉన్న వారి ఓట్లను చేర్చడం జరుగుతుందని చనిపోయిన, వలసదారుల, భోగస్ ఓట్లను తొలగించడం జరుగుతుందని తహసీల్దార్ తెలిపారు.

# ఏపీఎండిసి పరిరక్షణకై విజయవాడలో 8న జరిగే రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయండి.. సిఐటీయు



రైల్వే కోడూరు ( ప్రజా సీమ ) తిరుపతి జిల్లా చిట్వేల్ మండలంలో ఏఐటియుసి నాయకులు ఈనెల 8న జరగబోయే రౌండ్ టేబుల్ సమావేశంపై చర్చించారు. ఏపీఎండిసి పరిరక్షణకై 8న విజయవాడలోజరిగే రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పందికాళ్ళ మణి సిఐటియు మండల కన్వీనర్ యదురూరి సుజాత కోరారు .ఈ సందర్భంగా మణి సుజాత విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ మంగంపేట బెరైటీస్ లో బల్క్ టెండర్లు రద్దుచేసి బైరైటీస్ వేలకోట్ల రూపాయలు అవినీతిపై సమగ్ర సమగ్ర విచారణ చేసి ట్రైనీలు ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని పునరావాస బాధితులకు న్యాయం చేయాలని తమ డిమాండ్ల సాధన కోసం ఏపీఎండిసి పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీన సోమవారం విజయవాడ ఎంబివికె విజ్ఞాన కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతుందని తెలిపారు ఈ సమావేశానికి మేధావులు ప్రజాప్రతినిధులు ఆలోచనపరులు కార్మిక సంఘాల నాయకులు మిల్లర్ల ప్రతినిధులు సామాజిక కార్యకర్తలు మీడియా ప్రతినిధుల్లో పాల్గొంటారని ఈ సందర్భంగా తెలియజేశారు ఏపీ ఎండిసి ని పరిరక్షించడం మంగంపేట బెరైటీస్ భవిష్యత్తును కాపాడడం కార్మిక హక్కులను సాధించుకోవడం కోసం నిర్వహిస్తున్న ఈ రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఇంకా ఈ సమావేశంలో సిఐటియు నాయకులు శంకరయ్య మల్లి తదితరులు పాల్గొన్నారు

# చంద్రబాబు కూటమి పాలనలో మైనారిటీలకు రక్షణ లేదు

## - వైయస్సార్సీపి రాష్ట్ర మైనార్టీ సంయుక్త కార్యదర్శి షేక్ షాకీర్ విమర్శ




పీలేరు(ప్రజా సీమ):రాష్ట్రంలోచంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మైనారిటీలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిందని వైఎస్సార్సీపీ రాష్ట్ర మైనారిటీ విభాగ సంయుక్త కార్యదర్శి షేక్ షాకీర్ ఆరోపించారు.తాడేపల్లిలోని వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మైనారిటీ విభాగ రాష్ట్ర స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎన్నికల సమయంలో పేద ముస్లింల ఆర్థిక పరిస్థితిని ఆసరాగా చేసుకుని అనేక హామీలు ఇచ్చి ఓట్లు పొందిన చంద్రబాబు నాయుడు, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా విస్మరించారని షాకీర్ విమర్శించారు. హామీలు ఇవ్వడం, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేయడం చంద్రబాబుకు అలవాటుగా మారిందని ఆరోపించారు.ప్రస్తుత కూటమి పాలనలో మైనారిటీలకు ప్రోత్సాహం, గౌరవం మాత్రమే కాకుండా కనీస రక్షణ కూడా కరువైందని ఆయన అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి తర్వాత మైనారిటీల సంక్షేమం, రాజకీయ ప్రోత్సాహం కోసం కృషి చేసిన నాయకుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డేనని పేర్కొన్నారు.అలాగే ప్రస్తుతం జరుగుతున్న ఓటరు జాబితా సవరణ ప్రక్రియ నేపథ్యంలో మైనారిటీ వర్గాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి ఓటు విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని, ఓటరు జాబితాలో తమ పేర్లు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలని కోరారు.రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి మైనారిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మైనారిటీల సమస్యలు, పార్టీ భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు.

# ప్రజాశ్రేయస్సుకై పరితపించే నాయకుడు ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి

## - వైకాపా మదనపల్లి మండల ప్రధాన కార్యదర్శి మహేష్ బాబు ప్రశంసలు
## - తెట్టు వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



మదనపల్లె : ప్రజా శ్రేయస్సుకై పరితపించే నాయకుడు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి అని వైఎస్ఆర్సిపి మదనపల్లి మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లె మహేష్ బాబు ప్రశంసించారు.శనివారం ఎమ్మెల్యే పుట్టినరోజును పురస్కరించుకొని కురబలకోట మండలం,తెట్టులో వెలసిన శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఇందులో భాగంగా కొత్తపల్లి మహేష్‌బాబు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకాలు,అర్చనలు,ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా మహేష్ బాబు మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గం అభివృద్ధిలో ద్వారకనాథరెడ్డి ప్రత్యేక ముద్రవేశార న్నారు.నియోజకవర్గంలోని మారుమూల పల్లెలకు సైతం మౌలిక సదుపాయాలు కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందని,అనతి కాలంలోనే ప్రజల మనసులలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని కొనియాడారు.పెద్దిరెడ్డి కుటుంబం అంటే తనకు అంతులేని అభిమానమని,రాజకీయంగా వారే నాకు స్ఫూర్తి అని వెల్లడించారు.భవిష్యత్తులో రాజకీయంగా ఆయన ఉన్నత పదవులు అలంకరించాలని,ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు,గ్రామ పెద్దలు,వైఎస్సార్‌సీపీ నాయకులు,కార్యకర్తలు,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లాలోని ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి ప్రత్యేక రక్షణ కిట్లు పంపిణీ చేసిన జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్






బాపట్ల, జూన్ 6 : ట్రాఫిక్ విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రదాన్యతనిస్తున్నామని, గత సంవత్సరంతో పోలిస్తే 20 శాతం రోడ్డు ప్రమాదాలు తగ్గింపే లక్ష్యం ప్రతిఒక్కరు సమర్ధవంతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ శ్రీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ గారు ఆదేశించారు. ఎటువంటి క్లిష్ట పరిస్థితులలోనైనా రోడ్లపై నిరంతరం ట్రాఫిక్ విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవలందిస్తున్న పోలీస్ సిబ్బంది ఆరోగ్యం, భద్రతపై ఎస్పీ గారు ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు శనివారం క్యాంపు కార్యాలయంలో ట్రాఫిక్ సిబ్బందికి ప్రత్యేక రక్షణ కిట్లను పంపిణీ చేశారు. ఈ కిట్‌లో ఎండ తీవ్రత నుంచి రక్షణ పొందేందుకు ప్రత్యేక టోపీ, కళ్లకు కూలింగ్ గ్లాసెస్, ధూళి నుంచి రక్షణకు మాస్కులు, డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉండేందుకు గ్లూకోజ్ ప్యాకెట్లను ఎస్పీ గారు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ, ట్రాఫిక్ విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వారికి ఎండ నుంచి రక్షణ కల్పించే రౌండ్ హ్యాట్, సూర్యరశ్మి, దుమ్ము, ధూళి వల్ల కళ్లకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు డే అండ్ నైట్ కూలింగ్ గ్లాసెస్, కాలుష్యం నుంచి రక్షణకు మాస్కులు, అలాగే నిరంతరం నిలబడి విధులు నిర్వహించడం వల్ల నీరసం రాకుండా తక్షణ శక్తినిచ్చే గ్లూకోజ్ ప్యాకెట్లను అందించడం జరిగిందన్నారు. సామాన్య ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికే భయపడుతున్న పరిస్థితుల్లో కూడా ట్రాఫిక్ సిబ్బంది ఎండను, ధూళిని లెక్కచేయకుండా విధులు నిర్వహించడం అభినందనీయమన్నారు. రాబోయే రోజుల్లో కూడా ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ఈ కిట్ ట్రాఫిక్ సిబ్బందికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల సంభవించే మరణాలను తగ్గించాలనే ఉద్దేశంతో ఏప్రిల్ 1వ తేదీ నుంచి జిల్లా వ్యాప్తంగా "శిరోరక్ష -- ప్రాణరక్ష" కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించేలా ప్రజలకు అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకురావడమే ప్రధాన లక్ష్యమ న్నారు. ప్రతి రోజూ విధుల్లో ఉండే ట్రాఫిక్ సిబ్బంది ఈ కార్యక్రమం ఉద్దేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.

## అనాథ వృద్ధ తల్లికి అంత్రక్రియలు చేసి మానవత్వాన్ని చాటిన గుడివాడ పట్టణ ఆర్కే వారియర్స్





(ప్రజా సీమ)జూలై 6 (గుడివాడ): పట్టణ స్థానిక రైల్వే స్టేషన్లో రోడ్లో కొన్ని సంవత్సరాలుగా బిక్షాట్న చేసుకుంటూ జీవిస్తున్న వృద్ధురాలు సావిత్రమ్మ అనారోగ్యంతో చనిపోవడంతో ఆ తల్లికి ఎవరు లేకపోవడంతో పోలీసు వారి సమాచారంతో ఆ వృద్ధ తల్లి కి అన్ని తామై అంతక్రియలు చేసి మానవత్వాన్ని చాటారు గుడివాడ పట్టణ ఆర్కే వారియర్స్. ఈ సందర్భంగా గుడివాడ పట్టణ బిజెపి అధ్యక్షులు డాక్టర్ మాచర్ల రామకృష్ణ మాట్లాడుతూ మానవసేవయే మాధవ సేవ అనే నినాదంతో మా టీమ్ చేస్తున్న సేవా కార్యక్రమాలు భాగంగా అనాధగా ఎవరు చనిపోకూడదని ఆలోచనతో వారికి అన్ని మేమే అంత్యక్రియలు చేయడం జరుగుతుందని తెలియజేశారు. అదేవిధంగా గుడివాడ పట్నంలో భిక్షాటన చేసే సావిత్రమ్మ అనే వృద్ధ తల్లి అనారోగ్యంతో చనిపోవడంతో పోలీసు వారు మమ్మల్ని సంప్రదించగా ఆ వృద్ధ తల్లికి అన్ని మేమే ఒక కొడుకు లాగా అంతక్రియలు చేసి ఆ వృద్ధ తల్లి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకోవడం జరిగిందని తెలియజేశారు. సమాజ హితమే మా అభిమతంగా మార్చుకుని ప్రజలకు ఏదో విధంగా సహాయం చేయాలని మా వంతు సేవా కార్యక్రమాలు చేస్తున్నావని దయచేసి గుడివాడ పట్టణ ప్రజలు మా టీం ని మనస్ఫూర్తిగా ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేతాజీ నైజం అత్తులూరి రవి కిరణ్, గాదే చరణ్ కుమార్, మరియు ఆర్కే వారియర్స్ పాల్గొన్నారు.

## విశ్వభారతి ఎడ్యుకేషనల్ సొసైటీలో మూడు రోజుల అగ్నిప్రమాద నివారణ,

### -ప్రథమ చికిత్స శిక్షణ ప్రారంభం





(ప్రజా సీమ) జూన్ 6 (గుడివాడ): ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక మరియు సివిల్ డిఫెన్స్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, సత్తెనపల్లి, పల్నాడు జిల్లా మరియు కృష్ణా జిల్లా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో గుడివాడ అగ్నిమాపక కేంద్ర పరిధిలోని విశ్వభారతి ఎడ్యుకేషనల్ సొసైటీ సిబ్బందికి మూడు రోజుల పాటు నిర్వహించనున్న ప్రాథమిక అగ్నిప్రమాద నివారణ మరియు ప్రథమ చికిత్స శిక్షణా కార్యక్రమాన్ని శనివారం గుడివాడ సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి ఘనంగా ప్రారంభించారు. గతంలో విశ్వభారతి ఎడ్యుకేషనల్ సొసైటీలో పనిచేస్తున్న 30 మంది సిబ్బందికి మూడు రోజుల పాటు ప్రాథమిక అగ్నిప్రమాద నివారణ శిక్షణ విజయవంతంగా నిర్వహించబడింది. అదే విధంగా సంస్థ అభ్యర్థన మేరకు మరో 40 మంది సిబ్బందికి మూడు రోజుల పాటు ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా అగ్నిప్రమాదాలు సంభవించిన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించే విధానం, ప్రాణాలను రక్షించేందుకు అవసరమైన ప్రథమ చికిత్స పద్ధతులు, ప్రమాద సమయంలో అనుసరించాల్సిన భద్రతా చర్యలపై పాల్గొనేవారికి సమగ్ర అవగాహన కల్పించనున్నారు. అలాగే అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక మాక్ డ్రిల్స్ నిర్వహించనున్నారు. కార్యక్రమ ప్రారంభోత్సవంలో సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ సిబ్బందిలో భద్రతా అవగాహన పెంపొందించడం, అగ్నిప్రమాదాల సమయంలో సరైన నిర్ణయాలు తీసుకునే నైపుణ్యాలను అభివృద్ధి చేయడం, అత్యవసర పరిస్థితుల్లో ప్రాణ నష్టం మరియు ఆస్తి నష్టాన్ని తగ్గించడం ఈ శిక్షణ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అగ్నిప్రమాదాల నివారణకు సంబంధించిన ప్రాథమిక అంశాలతో పాటు అత్యవసర సమయాల్లో పాటించాల్సిన విధివిధానాలను నిపుణులు వివరించనున్నట్లు పేర్కొన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ శిక్షణలో అగ్నిప్రమాదాల కారణాలు, నివారణ చర్యలు, అగ్నిమాపక పరికరాల వినియోగం, అత్యవసర తరలింపు విధానాలు, ప్రథమ చికిత్స పద్ధతులు, మాక్ డ్రిల్స్ తదితర అంశాలపై సిద్ధాంతపరమైన మరియు ప్రాయోగిక శిక్షణ అందించబడుతుందని సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో కైకలూరు అగ్నిమాపక అధికారి శ్రీ కె. క్రాంతి కుమార్, శిక్షణ బోధకులుగా శ్రీ బి. శ్రీనివాసరావు (ఎల్ఎఫ్), శ్రీ జి. శ్రీనివాసరావు (ఎఫ్ఎం) పాల్గొన్నారు. అలాగే గుడివాడ అగ్నిమాపక కేంద్ర సిబ్బంది కార్యక్రమంలో పాల్గొని శిక్షణ నిర్వహణలో సహకరించారు.

## పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను తగ్గించాలి సిఐటియు



తిరువూరు:జూలై 6,(ప్రజా సీమ) :తిరువూరు సి ఐ టీ యు ఆధ్వర్యంలో బోసు బొమ్మ సెంటర్ ఆటో స్టాండ్ నందు పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించాలని వినోత్తంగా ఆటోకు తాడు కట్టి పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించాలని నినాదాలు చేస్తూ ఆటో తాడు కట్టి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుప్రజ మాట్లాడుతూ ఐదు రాష్ట్రాలు ఎన్నికలు అవ్వగానే డీజిల్ పెట్రోల్ గ్యాస్ పెంచడం చాలా దుర్మార్గమైన చర్యని ఒక పక్కన ఉచిత బస్సు వల్ల ఆటో కిరాయిలు లేకపోవడం ఇబ్బంది పడుతుంటే రెండో పక్కన డీజిల్ గ్యాస్ పెట్రోల్ ధరలు పెంచడం వల్ల ఆట ఆటో నడిపే పరిస్థితి లేకపోవడం వల్ల ఆటో కార్మికులు వినూత్న ఆటోకు తాడు కట్టి లాగుతూ నిరసన తెలియజేయడం జరిగింది. అనంతరం స్టాండ్ లో ధర్నా చేయడం జరిగింది. సిఐటియు నాయకులు బి వెంకటేశ్వరావు ఎస్వీ భద్రం ఏ రవి, ఎం ప్రకాష్ రావు, స్టాండ్ ప్రెసిడెంట్ ప్రేమ్ చంద్, ఆటో కార్మికులు కే సుభాని, సుధాకర్, కుమార్, దానేలు, సాంబయ్య, లక్ష్మణరావు, సీతారామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడ హెడ్ వాటర్ వర్క్స్లో రూ.4.77 కోట్ల పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

### -భవిష్యత్తు తరాలకు కూడా నీటి కొరత ఉండదు: ఎమ్మెల్యే రాములి






గుడివాడ, జూన్ 6 (ప్రజా సీమ): నియోజకవర్గంలో ప్రజలకు మంచి చేయడం పైనే కూటమి పార్టీల ఫోకస్ ఉంటుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ప్రతిపక్షాల గాలి విమర్శలను 'ఐ డోంట్ కేర్' అంటూ ఆయన తిప్పికొట్టారు. గుడివాడ హెడ్ వాటర్ వర్క్సలో రూ. 4. 77 కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శనివారం ఉదయం శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ముందుగా 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 1. 13 కోట్లతో 500ఖా సామర్థ్యం గల క్లియర్ వాటర్ సంపు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం అమృత్ ఫేజ్-2 నిధులు రూ. 3. 64 కోట్లతో నిర్మాణం పూర్తిచేసుకున్న 12 యంఎల్డి వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ను ప్రారంభించారు. వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్లో మోటర్ కంట్రోల్ ప్యానెల్స్ స్విచ్ ఆన్ చేసి నీటి శుద్ధి ప్రక్రియను ప్రారంభించిన ఎమ్మెల్యే, ప్లాంట్లో నిర్మించిన సంపులు, వాటర్ ప్యూరిఫై ల్యాబ్ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూలి ప్రజలకు సురక్షిత త్రాగునీరు అందించేందుకు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. 6 నెలల్లో వాటర్ సంపు నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకున్నామన్నారు. నూతన సంపు నిర్మాణంతో హెడ్ వాటర్ వర్క్స 55వేల కుటుంబాలకు సరిపడా నీటి సామర్థ్యాన్ని కలిగి ఉంటుందని చెప్పారు. ప్రస్తుతం గుడివాడ పట్టణంలో 35వేల కుటుంబాలు ఉన్నాయని అధికారులు అంచనా వేశారని, భవిష్యత్తు తరాలకు కూడా నీటి కొరత ఉండదన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే రాము, 2017లో మంజూరైన 12యంఎల్డి ప్లాంట్కు గత ఐదేళ్ళుగా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. కేంద్ర నిధులు 2018లోనే విడుదలైనా, ప్లాంట్ నిర్మాణం పూర్తయ్యే అవకాశం ఉన్నా కొడాలి నాని కేవలం పబ్లిసిటీ కోసం ట్యాంకర్లు తిప్పుతూ పనులను అడ్డుకున్నారని ఆరోపించారు. అమృత్ పథకంలో పైపులు వేసి కమిషన్లు తీసుకున్నారని, కానీ మెయిన్ కనెక్షన్లు చేయలేదని విమర్శించారు. కమిషన్లు వచ్చే పనులకే గత పాలకులు ప్రాధాన్యం ఇచ్చి ప్రజల సమస్యలను గాలికి వదిలేశారన్నారు. ఓడిపోయిన తర్వాత కూడా బుద్ధి తెచ్చుకోలేదని, ప్రజల్లో ఉండి వారికి ఏం కావాలో తెలుసుకోవాలని హితవు పలికారు. ప్రతిపక్షాల గాలి విమర్శలను 'ఐ డోంట్ కేర్' అంటూ తిప్పికొట్టారు. తనకు క్రెడిట్ కాదు, ప్రజలకు మంచి జరగడమే ముఖ్యమన్నారు. ఎస్ డబ్ల్యూ సి చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ మాట్లాడుతూలి గతంలో పబ్లిసిటీ కోసం కొడాలి నాని ట్యాంకర్లతో నీరు అందించి ప్రజలను మోసగించారని, ఇప్పుడు ఎమ్మెల్యే రాము ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి ట్యాప్ కనెక్షన్ ద్వారా సురక్షిత త్రాగునీరు అందిస్తున్నామన్నారు. వైసీపీ హయాంలో పాత చెరువుకు గండి పడితే గాలికి వదిలేశారని, ఎమ్మెల్యేగా గెలిచిన నెలల వ్యవధిలోనే రాము ఆ గండిని పూడ్పించారన్నారు. తప్పు ఎత్తి చూపితే సరిచేసుకుంటామని, కానీ వ్యక్తిగత విమర్శలకు దిగితే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్, మార్కెట్ ఆడ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, గుడివాడ టిడిపి అధ్యక్షుడు పంద్రాజు సాంబయ్య, మున్సిపల్ ఎంఈ ప్రసాద్, పబ్లిక్ హెల్త్ ఈ. ఈ ప్రవీణ్, డీ. ఈ పాండురంగ, టిడిపి నాయకులు లింగం ప్రసాద్, చేకూరు జగన్మోహన్రావు, కార్పొరేషన్ డైరెక్టర మజ్జాడ నాగరాజు, డాక్టర్ గోర్జి సత్యనారాయణ, దారపు రెడ్డి మనీశ్వరరావు, వేశపోగు ఇమ్మానుయేలు, డేవిడ్,కోలా నెహ్రూ,కొడాలి రాజా, వడ్డాది నాగరాజు, రెడ్డి అప్పారావు, ప్రశాంతి, అందుగుల ఏసు పాదం, మిక్కిలినేని రమేష్, ప్రశాంతి, అనిల్, గూడపాటి రాజు, మున్సిపల్ అధికారులు, కూటమి నాయకులు, సచివాలయ కార్యదర్శులు, హెడ్ వాటర్ వర్క్స సిబ్బంది పాల్గొన్నారు.

## యోగాను జీవనశైలిగా మార్చుకుంటే ఆరోగ్యమే మహాభాగ్యం

### -జిల్లా కలెక్టర్ డీకే బాలాజి

### -యోగా శిక్షణ తరగతులను ప్రారంభించిన జిల్లా కలెక్టర్లి








మచిలీపట్నం, (ప్రజా సీమ) జూన్ 06 : యోగాను ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమంగా కాకుండా వ్యక్తిగత ఆరోగ్యం, కుటుంబ శ్రేయస్సు కోసం జీవనశైలిలో భాగంగా చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి పిలుపునిచ్చారు. యోగా సాధన ద్వారా ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా మానసిక చురుకుదనం, నాణ్యమైన నిద్ర, ఉత్పాదకత పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు. యోగాంధ్ర--2026 కార్యక్రమంలో భాగంగా శనివారం నగరంలోని జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో మాస్టర్ ట్రైనర్లకు నిర్వహిస్తున్న యోగా శిక్షణా తరగతులను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ తో కలిసి ప్రారంభించారు. వాయు కాలుష్యాన్ని తగ్గించి, స్వచ్ఛమైన గాలి కోసం కృషి చేసే స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఇరువురు తొలుత జడ్పీ కన్వెన్షన్ హాల్ కు సైకిల్ పై వచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత ఏడాది విజయవంతంగా నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమాన్ని ఈ ఏడాది కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కొనసాగిస్తోందన్నారు. యోగాను క్రమం తప్పకుండా ఆచరిస్తే భవిష్యత్తులో వైద్య ఖర్చులు తగ్గడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనాన్ని పొందవచ్చని చెప్పారు. ఇతర వ్యాయామాలు శారీరక దృఢత్వాన్ని పెంచినా, యోగా ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక అప్రమత్తత, శ్వాసక్రియ నియంత్రణ, రక్తప్రసరణ మెరుగుపడతాయని వివరించారు. యోగా వల్ల నాణ్యమైన నిద్ర, ఒత్తిడి నియంత్రణ, శరీరంలోని అవయవాల పనితీరు మెరుగుపడతాయని తెలిపారు. మాస్టర్ ట్రైనర్లుగా ఎంపికైన వారు ముందుగా యోగా ప్రయోజనాలను స్వయంగా అనుభవించి, ఆ తరువాత ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఒక కుటుంబంలో ఒకరు యోగా ప్రారంభిస్తే క్రమంగా మొత్తం కుటుంబం ఆరోగ్యవంతమైన కుటుంబంగా మారుతుందని చెప్పారు. ఏ వ్యాయామమైనా లేదా యోగా సాధనైనా ఒక్కరోజులో ఫలితాలు ఇవ్వదని, నిరంతర సాధనతోనే ప్రయోజనాలు లభిస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రారంభంలో ఎదురయ్యే శారీరక అసౌకర్యాలను అధిగమించి పట్టుదలతో కొనసాగిస్తే జీవితంలో సానుకూల మార్పులు వస్తాయని అన్నారు. చిన్న చిన్న మెరుగుదలలతో ముందుకు సాగడమే విజయానికి మార్గమని సూచించారు. అనంతరం ఆయుష్ శాఖ అధికారులు యోగాంధ్ర--2026 కార్యక్రమానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. జిల్లాలో 200 మంది మాస్టర్ యోగా ట్రైనర్లకు రెండు రోజుల పాటు ఐదు సెషన్లలో శిక్షణ అందజేస్తున్నట్లు తెలిపారు. శిక్షణ పూర్తయిన అనంతరం ప్రతి మాస్టర్ ట్రైనర్ తమ మండల పరిధిలో 50 మందికి చొప్పున యోగా శిక్షణ అందించి కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో యోగా గురువులు రెబ్బా పోతన శాస్త్రి, శేష ప్రసన్న, చింతయ్య తదితరులు వేదిక నుంచి ఆసనాలు వేస్తూ మాస్టర్ ట్రైనర్లు పిఈటిలు, ఎం ఎల్ హెచ్ పి లకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఇంచార్జి డిఆర్ఓ డిప్యూటీ కలెక్టర్ పోతురాజు, యోగాంధ్ర కార్యక్రమ నోడల్ అధికారి మెప్మా పీడీ సాయిబాబు, పాల్గొన్నారు.

# ఎస్వీ వైద్య కళాశాలలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**- కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటిన ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రవి ప్రభు**

**- ముఖ్యమంత్రి పిలుపుతో జిల్లావ్యాప్తంగా పర్యావరణ ఉద్యమం**



తిరుపతి, జూన్ 06 (ప్రజా సీమ): తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర వైద్య కళాశాల ప్రాంగణంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం శుక్రవారం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రవి ప్రభు ఆధ్వర్యంలో వైద్య అధ్యాపకులు, సిబ్బంది, యూజీ మరియు పీజీ వైద్య విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కలు నాటారు.?ఈ సంవత్సరం "భూ పునరుద్ధరణ, ఎడారీకరణ మరియు కరవును తట్టుకునే శక్తిని పెంపొందించడం" అనే థీమ్‌తో, "మన భూమి.. మన భవిష్యత్తు" అనే నినాదంతో ఈ పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.?ముఖ్య వక్తల సందేశాలు ?డాక్టర్ వెంకటేశ్వర్లు (వైస్ ప్రిన్సిపాల్) దెబ్బతిన్న నేలలను కాపాడుకోవడం, పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారానే మానవాళి మనుగడ సాధ్యమవుతుంది. "భూమి మన ఇల్లు... ప్రకృతి మన జీవనాధారం" అంటూ గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గారు ఇచ్చిన పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు.?డాక్టర్ ఎన్. మాధవి లత (బయో కెమిస్ట్రీ హెచ్‌ఓడీ) సహజ వనరులను కాపాడుకుంటూ గాలి, నీరు, నేలను కలుషితం కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉంది. పచ్చదనం పెంపు, ఇంధన పొదుపు నేటి తరం అత్యవసరంగా భావించాలి. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క నాటి, దానిని బాధ్యతగా సంరక్షించాలి. ?పిలుపు నాటిన ప్రతి మొక్కను కేవలం వదిలేయకుండా, బాధ్యతాయుతంగా సంరక్షించాలని మరియు ఈ పర్యావరణ దీక్షకు ప్రజలు, వైద్యులు, విద్యార్థులు అందరూ కట్టుబడి ఉండాలని ప్రిన్సిపాల్ కోరారు. ?కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు ?ఈ సామూహిక వృక్షారోపణ కార్యక్రమంలో సామాజిక వైద్య విభాగ ఇన్‌చార్జ్ హెడ్ డాక్టర్ చరిత, ఏపీ ఎన్జీవో తిరుపతి జిల్లా అధ్యక్షులు ఎస్. సురేష్ బాబు, ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఏటుకూరి గిరిబాబు, జిల్లా అధ్యక్షులు వి. కిరణ్, ఎస్వీఎంసీ పీఆర్‌ఓ వీర కిరణ్, అలైడ్ హెల్త్ సైన్స్ విద్యార్థులు, సెక్యూరిటీ, శానిటరీ విభాగాల సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణలో ఉపాధ్యాయుల ఆకలి కేకలు





గాలివీడు జూన్ 06 (ప్రజా సీమ): అన్నమయ్య జిల్లాలోని రాయచోటి మాసాపేటలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణ ఆరు రోజులు అనగా గురువారం నుంచి మొదలైంది. ఈ కార్యక్రమం మొదటి దినం నుంచి సమస్యలకు నిలయంగా మారిందని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శిక్షణలో పాల్గొనేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి సుమారు 600 మంది ఉపాధ్యాయులు హాజరుకాగా, వారికి తగిన సౌకర్యాలు కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా 6 ట్రైనింగ్ సెంటర్లు ఇవ్వడం జరిగింది కడప జిల్లా 7 సెంటర్లు భారతి ఎంట్రప్రెస్స్ ఒక్కరికే అప్పచెప్పడం వళ్ళ సరైన భోజన , వసతి సదుపాయాలు కల్పించకపోవడం తో ఈ గంగరగోళానికి దారితీయడం జరిగింది. శిక్షణ కార్యక్రమం మొదటి రోజునే ఉదయం టీ, స్నాక్స్ ఏర్పాటు చేయకుండా శిక్షణను కొనసాగించడం ఉపాధ్యాయుల్లో అసంతృప్తికి కారణమైంది. అనంతరం మధ్యాహ్న భోజన సమయానికి కూడా తీవ్ర గందరగోళం నెలకొంది. 600 మందికి పైగా హాజరైన ఉపాధ్యాయులకు కేవలం 350 మందికి మాత్రమే సరిపడే భోజనం సిద్ధం చేయడంతో వందలాది మంది ఉపాధ్యాయులు భోజనం లేక ఇబ్బందులు పడ్డారు. శిక్షణ రెండో రోజు అదే పరిస్థితి కొనసాగడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేస్తుంది. భోజనం సరిపోకపోవడంపై ఉపాధ్యాయులు ప్రశ్నించగా, భోజన సరఫరా కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా, "మీకు దిక్కున్న చోట చెప్పుకోండి'' అంటూ అనభ్యంగా స్పందించారని పలువురు ఆరోపించారు. ఈ వ్యవహారం ఉపాధ్యాయుల్లో తీవ్ర ఆగ్రహానికి దారితీసింది. ఇదిలా ఉండగా శిక్షణా కేంద్రంలో తాగునీటి సౌకర్యం కూడా సరిగా లేకపోవడంతో ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్న సమయంలో సరిపడా మంచినీరు అందుబాటులో లేకపోవడం వల్ల పలువురు ఉపాధ్యాయులు అలసటకు గురయ్యారని సమాచారం. కొందరు స్వయంగా బయట నుంచి నీటి బాటిళ్లు కొనుగోలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. భోజనం అందని ఉపాధ్యాయులు గంటల తరబడి ఎదురుచూడాల్సి రావడంతో శిక్షణా కార్యక్రమంపై అసంతృప్తి మరింత పెరిగింది. అయితే ఈ పరిస్థితిని జిల్లా విద్యాశాఖ అధికారులు,ఉన్నత విద్యా శాఖ అధికారులు పట్టించుకోకపోవడం పట్ల ఉపాధ్యాయ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఒక్కక్కరికి టిఫన్ , భోజనము మరియు స్నాక్స్ కు 300 రూపాయలు , స్టేషనరీ కి 100 రూపాయలు కేటాయించగా , భారతి ఎంట్రప్రెస్స్ వారు ఇతరులకు అనగా సబ్ క్రాంట్రాక్టు లకు కేవలం 140 రూపాయలకే ఇవ్వడం వాళ్ళ నాసిరకమైన భోజన మరియు వసతి ఏర్పాటు చేయడం జరిగింది. గతంలో ఇదే తరహా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించినప్పుడు ఇలాంటి సమస్యలు తలెత్తలేదని, ఈసారి శిక్షణా కేంద్రాన్ని మార్చడం, అనుభవం లేని లేదా పైరవీల ద్వారా కాంట్రాక్టు పొందిన వారికి భోజన సరఫరా బాధ్యతలు అప్పగించడం వల్లే ఈ దుస్థితి నెలకొందని ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. ఈ విషయం మీద ఏమి చేయలేక మండల విద్యాశాఖ అధికారులు అదేవిధంగా జిల్లా విద్యాశాఖ అధికారులు చేతులెత్తేయడం జరిగింది. ఉపాధ్యాయుల శిక్షణ వంటి కీలక కార్యక్రమాల్లో కనీస సౌకర్యాలు కూడా కల్పించకపోవడం బాధాకరమని, బాధ్యులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అలాగే శిక్షణకు హాజరయ్యే ప్రతి ఉపాధ్యాయుడికి తగినభోజనం,తాగునీరు సౌకర్యాలు కల్పిం చేలా విద్యాశాఖ వెంటనే చర్యలు చేపట్టాలని కోరుతున్నాయి.

# విన్నమాల కాలువ పురంబోకు స్థలాన్ని కబ్జా చేస్తున్న మునిసిపాలిటీ కమిషనర్

**- ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి గోవిందు వాసు**



తిరుపతి నాయుడుపేట 06(ప్రజా సీమ): నాయుడుపేట పట్టణంలోని సర్వే నంబర్ 271లో 12 సెంట్ల విన్నమాల కాలువ పోరంబోకు స్థలాన్ని నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులల్లా కబ్జా చేసారని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి గోవిందు వాసు మాదిగ ఒక ప్రకటనలో ఆరోపించారు. సదరు భూమిని గతంలో రిటైర్డ్ టీచర్ గోపాల్ రెడ్డి,నసీర్ వాటర్ సర్వీస్ మదీనా డాక్టర్ వర్క్ షేక్ బాబు కొంత ఆక్రమించగా మిగిలిన కొంత స్థలాన్ని రాజకీయ నాయకుల అండ దండలతో తమ సామాజిక వర్గానికి కంటేపల్లి సిద్దయ్య కూరగాయలు,రాగి, సజ్జా,మినుములు వంటి పంటను పండించుకుంటూ జీవనం సాగించేవాడని తెలిపారు. సిద్దయ్య మరణానంతరం స్థానిక ఎన్ఎస్ఆర్ నగర్ ఎంఆర్పిఎస్, నాయకులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు కలిసి ఆ భూమి కబ్జాకి గురికాకుండా ఇప్పటివరకు కాపాడుకుంటూ వస్తున్నారని తెలిపారు. మిగతా భూమిని రాజకీయ నాయకుల అండదండలతో నాయుడుపేట మున్సిపాలిటీ కమిషనర్ ఆ భూమిని కబ్జా చేయడం దారుణమని గోవిందు వాసు మాదిగ ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ భావన నిర్మాణం కోసం అనేక పర్యాయాలు, గతంలో ఉన్న ఉమ్మడి నెల్లూరు జిల్లా కలెక్టర్ దృష్టికి, జెసి దృష్టికి తీసుకొని వెళ్ళగా అప్పటి జాయింట్ కలెక్టర్ స్వయంగా స్థలం వద్దకు నాయుడుపేటకు విచ్చేసి, ఆ స్థలం పరిశీలన చేపట్టగా, అప్పటి నాయుడుపేట పనిచేస్తున్న తహసిల్దార్ మైత్రేయిని పిలిపించి దగ్గర పెట్టుకొని ఆ స్థలాన్ని సర్వే చేయించి,ఆక్రమించిన గోపాల్ రెడ్డిని,వాటర్ సర్వీస్ నసీర్ బాబును, కాళీ చేయించమని చెప్పి వెళ్ళగా ఇప్పటివరకు కూడా ఆపని రెవెన్యూ అధికారులు చేయలేద న్నారు. ఆ ఆక్రమణకు గురవుతున్న స్థలాన్ని ఇప్పటివరకు ఎమ్మార్పీఎస్ నాయకులు కాపాడుకుంటూ వస్తున్నారని తెలిపారు. అలాగే ఇటీవల రిటైర్డ్ టీచర్ గోపాల్ రెడ్డి తన ఇంటి పక్కన ఉన్న కొంత స్థలాన్ని,ఆక్రమించి ఇళ్ల నిర్మాణం కోసం గోతులు తీయగా నాయుడుపేట తహసిల్దార్ రాజేంద్ర ను ఎమ్మార్పీఎస్ నాయకులు కలవడంతో ఆ నిర్మాణాన్ని ఆపివేయడం జరిగిందన్నారు. స్థానిక ఎన్ఎస్ఆర్ నగర్ మాదిగల గ్రామప్రజల కోరికనీ మా మాదిగల భూమిలో డాక్టర్ బాబు జగజీవన్ రామ్ భవనం నిర్మించుకోవడమే కోరికని వాసు తెలియజేశారు. ఇవన్నీ తెలిసిన నాయుడుపేట మున్సిపాలిటీ కమిషనర్ ఎవరి అండదండలతో సదరు భూమిలో గ్రావిల్ తోలి చదును చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ క్రమంలో ఇరిగేషన్ కు సంబంధించిన భూమి నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోకి ఎలా వస్తుందో తెలియజేయాలని డిమాండ్ చేశారు. బాబు జగజ్జివన్ రామ్ భావన నిర్మాణం కోసం అధికారులకు అందరకు ఎమ్మార్పీఎస్ నాయకులు తెలియజేసిన ఆ విషయం తెలిసికూడా స్థానిక మునిసిపాలిటీ కమిషనర్ ఆ స్థలాన్ని ఆక్రమించడం దారుణమని, స్థానిక ఎన్ఎస్ఆర్ నగర్ (మాదిగ) గ్రామ ప్రజలను మోసం చేయడం సమంజసం కాదని ఎమ్మార్పీఎస్ గోవిందు వాసు మాదిగ కమిషనర్ పై మండిపడ్డారు. నాయుడుపేట పట్టణంలోని మునిసిపాలిటీలో అనేక స్థలాలు కబ్జాకు గురవుతున్నా..ఆ స్థలాలను కాపాడుకోలేని కమిషనర్ మాదిగలకు సంబంధించిన ఇరిగేషన్ భూమిని ఆక్రమించడం ఏమిటన్నారు. తక్షణం మున్సిపాలిటీ కమిషనర్ ఎమ్మార్పీఎస్ నాయకులకు ఆయన వివరణ ఇవ్వాలని ఏ అవసర నిమిత్తం ఆ స్థలాన్ని కబ్జా చేస్తున్నారో తెలియజేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. సదరు స్థలంలో డాక్టర్ బాబు జగజీవన్ రామ్ భవన్ నిర్మాణం కోసం ఎన్ఎస్ఆర్ కాలనీ మాదిగలు ప్రాణార్పణ కైనా సిద్ధమని ఆయన తెలియజేశారు.


# శ్రీ నాగారపమ్మ జాతరకు ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ కి ఆహ్వానం



తిరుపతి నాయుడుపేట 06(ప్రజా సీమ) : నాయుడుపేట మండలం పెరికలంపాటి కండ్రి గ్రామ దేవత శ్రీ నాగారపమ్మ జాతరకు విచ్చేసి అమ్మవారి ఆశీస్సులు అందుకోవాలని కోరుతూ సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ కి టిడిపి నేత బల్లి ముత్యాలయ్య ఆహ్వాన పత్రిక అందజేశారు. శుక్రవారం సూళ్లూరుపేట పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఆమెను టిడిపి నేత బల్లి ముత్యాలయ్య ఆధ్వర్యంలో పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే కు శాలవా కప్పి ఘనంగా సన్మానించారు.

అనంతరం ఈనెల 7వ తేదీ ఆదివారం జరుగునున్న పెరికలంపాటి కండ్రిగ గ్రామదేవత శ్రీ నాగారపమ్మ జాతరకు విచ్చేసి అమ్మవారి ఆశీస్సులు అందుకోవాలని కోరుతూ ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్న సుబ్రహ్మణ్యం స్వామి, కార్న సుధాకర్, బల్లి కుమార్,బల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోదండ రామునికి స్వపన తిరుమంజన సేవ



ఒంటిమిట్ట జూన్ 6 (ప్రజా సీమ) : రెండవ అయోధ్యగా పేరుగాంచిన ఒంటిమిట్ట కోదండ రామాలయంలో స్వామివారికి స్వపన తిరుమంజన సేవ నిర్వహించారు. టిటిడి అధికారులు ఆలయంలోని రంగ మండపం చుట్టూ ప్రదక్షణలు గావించారు . వార స్వామి వారికే పట్టు వస్త్రాలు, గజ మాలలు సమర్పించారు. అర్చకులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. స్వామివారిని సుందరంగా అలంకరించారు. దర్శనార్థం భక్తులను అనుమతింపచేసి తీర్థప్రసాదాలు అందజేశారు. టిటిడి అధికారులు భక్తులు పాల్గొన్నారు.

# ముద్దనూరు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**ఒకరి మృతి, తప్పించుకున్న వాహనం కోసం పోలీసుల గాలింపు**



ముద్దనూరు జూన్ 6 (ప్రజా సీమ) : మండల పరిధిలోని ఓబులాపురం గ్రామం వద్ద జాతీయ రహదారి పై శనివారం నాడు ఒక ఘోర హిట్ అండ్ రన్ రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా వచ్చిన మహీంద్రా క్యాంపర్ వాహనం వెనుక నుండి ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టడంతో, కత్తి మారుతి (30) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదానికి కారణమైన వాహనం ఆపకుండా వేగంగా అక్కడి నుండి పారిపోయింది. ప్రమాదం జరిగిన వెంటనే సమాచారం అందుకున్న జమ్మలమడుగు డీఎస్పీ వెంకటేశ్వర రావు సీఐ నగేష్ బాబు తమ సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని వారు ఘటనా స్థలాన్ని నిశితంగా పరిశీలించి, ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రమాదానికి కారణమై, ఆపకుండా తప్పించుకు పోయిన మహీంద్రా క్యాంపర్ వాహనాన్ని గుర్తించేందుకు పట్టుకునేందుకు పోలీసులు చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై ముద్దనూరు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు ను వేగవంతం చేశారు.

PRGI Regd. No : APTEL/26/A0819
నేటిపత్రిక
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక


# ఆరోగ్యం

## ఎండాకాలంలో బీర్లు ఎక్కువగా తాగేవారికి బ్యాడ్ న్యూస్.. ఆ బీర్లు తాగితే పరలోకానికే అంట!



ఎండలు భారీగా మండుతున్నాయి. సమయం పదకొండు అవ్వగానే మాడు మండుతుంది. కాలు బయటికి పెడితేనే చాలు ఎండలో మాడిపోయిన ఫీలింగ్ అనిపిస్తుంది. దీంతో చాలా మంది చల్లని కూల్ డ్రింక్స్, చల్ల చల్లని వాటర్ తాగుతుంటారు. ఇంకా కొంతమంది బీర్లు తెగ లాగించేస్తున్నారు. ఈ వేడి నుండి తప్పించుకోవడానికి లిక్కర్ బదులుగా బీర్‌కి మొగ్గు చూపిస్తున్నారు. అయితే, బీర్ తాగడం అనేది అనేక ఆరోగ్య సమస్యలకు దారి తీసే అవకాశం ఉన్నట్లు నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పుడు దానిని గురించి వివరంగా చూద్దాం.

బీర్ మద్యపానం వల్ల సమస్యలు

బీర్ తాగడం చాలా మందికి అలవాటుగా మారింది, ముఖ్యంగా వేసవిలో. కానీ ఇది ఎక్కువగా తాగితే అనేక అనారోగ్య సమస్యలను తీసుకొచ్చే ప్రమాదం ఉంది. బీర్ తాగితే ఏమవుతుంది? ఎలాంటి సమస్యలు వస్తాయి అనేది చూద్దాం..

1. బరువు పెరగడం బీర్‌లో చాలా ఎక్కువ క్యాలరీలు ఉంటాయి. దాంతో, రోజుకో బీర్ తాగడం వల్ల బరువు పెరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్లో 2015లో ప్రచురితమైన అధ్యయనంలో, రోజూ బీర్ తాగడం వల్ల శరీరంలో కొవ్వు పెరుగుతుందని, దీని వల్ల ఊబకాయం సమస్యలు వచ్చే అవకాశం ఉందని వెల్లడించారు. సుమారు 1,000 మందికి పైగా పురుషులు మరియు మహిళలపై 4 సంవత్సరాల పాటు పరిశోధన నిర్వహించారు. ఆ ఫలితాల ప్రకారం, బీర్ తాగడం ఎక్కువైతే, శరీరంలో సర్ఫేస్ లోకాలో కాలరీలు ఎక్కువగా చేరతాయి.

2. కాలేయానికి హాని మన శరీరంలో అత్యంత కీలకమైన అవయవం కాలేయం. కానీ ఎక్కువగా బీర్ తాగడం, కాలేయం మీద నెగటివ్ ప్రభావం చూపుతుంది. కాలేయం మెటాబలిజం, ఫిల్టరేషన్ ప్రక్రియలను నిర్వహించే ముఖ్యమైన అవయవం. వీటిపై ప్రభావం పడితే, శరీరంలో విషపదార్థాల ప్రవాహం పెరిగిపోవచ్చు.

3. హృదయ సంబంధిత సమస్యలు

ఇంకా, యూరోపియన్ హార్ట్ జర్నల్ నివేదిక ప్రకారం, రోజూ బీర్ తాగడం వల్ల హృదయ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. హృదయ స్పందనకు సంబంధించిన సమస్యలు, హార్ట్ అటాక్‌కి దారితీస్తాయి. ఎక్కువగా బీర్ తాగడం వల్ల గుండెపోటు వచ్చే ప్రమాదం కూడా ఉంటుంది.

4. నిద్ర సమస్యలు బీర్ తాగడం రాత్రి నిద్రపై కూడా ప్రభావం చూపిస్తుంది. క్లినికల్ స్లీప్ మెడిసిన్ జర్నల్ ప్రకారం, రాత్రి బీర్ తాగడం వల్ల నిద్రకు అంతరాయం ఏర్పడుతుంది. మనం బీర్ తాగిన తరువాత నిద్రలో అంతరాయాలు కలుగుతాయి, దీంతో మానసిక ఆరోగ్యంపై నెగటివ్ ప్రభావం చూపిస్తుంది. మరింత జాగ్రత్త బీర్ తాగడం అలవాటు అయినా, దీన్ని పరిమితం చేయడం అవసరం. లవలవి పద్ధతుల్లో తీసుకోకుండా, దానిని నియంత్రించుకోవడం ఆరోగ్యానికి మంచిది. ఎండలతో వేడి ఎక్కువగా ఉండే ఈ సమయంలో, నీటి పానీయాలు, తాజా పండ్ల జ్యూస్‌లు తాగడం ఉత్తమంగా ఉంటుంది. అలాగే, బీర్ లేదా ఇతర మద్యపానాలను పర్యాయంగా ఆహారంతో తీసుకోవడం, దానితో కలిగే అనారోగ్య ప్రభావాలను తగ్గించవచ్చు. పరిష్కారం ఈ సీజన్‌లో, బీర్ అలవాట్లను నియంత్రించండి, లేదా మరింత ఆరోగ్యకరమైన పానీయాలు ఎంపిక చేయండి. ఎప్పుడూ ప్రోటీన్, విటమిన్ మరియు ఖనిజాలతో నిండిన ఆహారాలు తీసుకోవడం వల్ల, మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

## ప్రతిరోజూ ఒక్క గ్లాస్ ఈ గంజి తాగితే.. నెలలో 4 కిలో బరువు తగ్గుతారు.. ఎలా చేసుకోవాలంటే?






ఈ రోజుల్లో బరువు తగ్గడం అనేది చాలా మంది లక్ష్యం. ఆ లక్ష్యంతో, చాలా మంది ఉదయం నిద్రలేచినప్పటి నుంచి జిమ్‌లో కష్టపడి వ్యాయామం చేస్తారు. కానీ బరువు తగ్గడానికి అది మాత్రమే సరిపోదు. మనం తినే ఆహారాలు కూడా బరువు తగ్గడానికి బాగా సహాయపడతాయి. దానికోసం మనం సరైన ఆహార పదార్థాలను ఎంచుకోవడం చాలా ముఖ్యం. శరీరంలోని చెడు కొవ్వును కరిగించడానికి సహాయపడే అనేక ఆహార పదార్థాలు ఉన్నాయి. వాటిలో, బార్లీ మరియు మిల్లెట్ ముఖ్యమైనవి. ఈ రెండూ శరీర బరువు యొక్క మాయాజాలాన్ని అర్థం చేసుకుంటాయి. ఈ రెండింటితో గంజి తయారు చేసి తాగితే శరీరంలోని చెడు కొవ్వులు కరిగి తొలగిపోతాయి. మరి మీరు కూడా బార్లీ గంజి ఎలా తయారు చేయాలో తెలుసుకోవాలనుకుంటున్నారా? అయితే ఈ స్టోరీ పూర్తిగా చదివి బార్లీ గంజి ఎలా తయారు చేసుకోవాలి, దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి అనేది తెలుసుకోండి.

**ఈ బార్లీ గంజి తయారీకి కావాల్సిన పదార్థాలు:** బార్లీ పొడి కోసం కాలే - 1 కప్పు బార్లీ - 1 కప్పు మిరియాలు - 2 టేబుల్ స్పూన్లు, జీలకర్ర - 2 టేబుల్ స్పూన్లు గంజి కోసం నీళ్లు - 2 కప్పులు, బార్లీ పొడి - 2 టేబుల్ స్పూన్లు, ఉప్పు - రుచికి సరిపడా, వెల్లుల్లి - 2 రెబ్బలు.

**బార్లీ గంజి తయారీ విధానం :** ముందుగా స్టవ్ మీద ఫ్రైయింగ్ పాన్ పెట్టి, అందులో ఉల్లిపాయలు వేసి, అవి రంగు మారి చిటపటలాడే వరకు వేయించాలి. ఆ తరువాత తీసివేసి అవి చల్లబరచడానికి ఒక ప్లేట్ మీద ఉంచాలి. తర్వాత, అదే పాన్ ని స్టవ్ మీద పెట్టి, బార్లీ వేసి, రంగు మారే వరకు వేయించి, తీసి, ప్లేట్ మీద ఉంచి చల్లబరచాలి. తర్వాత అదే పాన్ ని మళ్ళీ స్టవ్ మీద పెట్టి, 2 టేబుల్ స్పూన్ల మిరియాల గింజలు వేసి, వాటిని వేయించి, బార్లీలో కలపండి. తర్వాత జీలకర్ర వేసి తేలికగా వేయించి, ఆపై బార్లీతో కలిపి చల్లారనివ్వాలి. తర్వాత, ముందుగా వేయించిన మెంతుల గింజలను మిక్సర్ జార్‌లో వేసి, వాటిని బాగా రుబ్బుకుని, మెత్తగా పొడి చేసి, వెడల్పాటి ప్లేట్‌లో ఉంచండి. తర్వాత, అదే జాడిలో, వేయించిన బార్లీ, మిరియాలు, జీలకర్ర వేసి మెత్తగా పొడి చేసుకోవాలి. తరువాత, రుబ్బిన బార్లీ పొడిని కొల్లు పొడితో కలిపి, బాగా కలిపి, గాలి చొరబడని కంటైనర్‌లో నిల్వ చేయండి. తర్వాత ఆ పొడిని ప్రతి ఉదయం గంజి కోసం వాడండి. ఈ బార్లీ గంజిని తయారు చేయడానికి, ఒక కుండలో 2 కప్పుల నీరు పోసి, స్టవ్ మీద ఉంచి, నీటిని వేడి చేయండి. నీరు వేడెక్కిన తర్వాత, దానికి 2 టేబుల్ స్పూన్ల గ్రౌండ్ బార్లీ పౌడర్ వేసి నిరంతరం ఉండండి. లి తర్వాత, మీకు ఉప్పు మరియు వెల్లుల్లి రుచి నచ్చితే, 2 వెల్లుల్లి రెబ్బలు నలిపి, అది కాస్త చిక్కబడే వరకు కదిలించండి. లి గంజి కాస్త చిక్కగా అయిన తర్వాత, దాన్ని తీసేస్తే రుచికరమైన బార్లీ గంజి రెడీ. దీనిని ప్రతిరోజూ తాగితే నెలలో కచ్చితంగా నాలుగు కిలోల బరువు తగ్గుతారు.

## సౌతిండియా స్పెషల్ క్యాబేజీ వడ..



క్యాబేజీ వడ అనేది దక్షిణ భారతదేశంలో పాపులర్ స్నాక్. ఇది రుచికరమైనది మాత్రమే కాదు, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలిగి ఉంది. క్యాబేజీ, పప్పు, సుగంధ ద్రవ్యాల కలయికతో చేసే ఈ వడలు తేలికపాటిగా, కరకరలాడుతూ ఉంటాయి. క్యాబేజీ వడను టీ లేదా కాఫీతో కలిపి తింటే చాలా బాగుంటుంది. ఇంట్లోనే ఈజీగా క్యాబేజీ వడ తయారుచేసుకోడానికి కావలసిన పదార్థాలు,తయారీ విధానం, దాని వల్ల కలిగే ప్రయోజనాల గురించి ఇక్కడ చూడండి.

క్యాబేజీ వడ తయారీకి కావలసిన పదార్థాలు నూనె - డీప్ ఫ్రై కోసం ఉప్పు - రుచికి సరిపడా శెనగపప్పు - 1 కప్పు కరివేపాకు - 1 రెమ్మ జీలకర్ర - 1/2 టీస్పూన్ సోంపు - 1/2 టీస్పూన్ మినపప్పు - 1/2 కప్పు క్యాబేజీ తురుము - 2 కప్పులు ఇంగువ - చిటికెడు పచ్చిమిర్చి - 2-3 అల్లం - 1 అంగుళం కొత్తిమీర - 2 టేబుల్ స్పూన్లు.

క్యాబేజీ వడ తయారీ విధానం -ముందుగా శనగపప్పు, మినపప్పును శుభ్రంగా కడిగి 4-5 గంటలు నీటిలో నానబెట్టాలి. -నానిన పప్పులోని నీటిని పూర్తిగా వడగట్టి మిక్సీ జార్‌లో వేసుకోవాలి. కొద్దిగా నీరు పోసి మరీ మెత్తగా కాకుండా కొంచెం బరకగా గ్రైండ్ చేసుకోవాలి. -రుబ్బిన పిండిని ఒక గిన్నెలోకి తీసుకోవాలి. అందులో క్యాబేజీ తురుము, తరిగిన పచ్చిమిర్చి, అల్లం, కొత్తిమీర, కరివేపాకు, జీలకర్ర, సోంపు, ఇంగువ వేసి బాగా కలపాలి.

-చివరగా రుచికి సరిపడా ఉప్పు వేసి మరొకసారి బాగా కలపాలి. పిండి కొంచెం గట్టిగా ఉండాలి, అవసరమైతే కొద్దిగా బియ్యప్పిండిని కలుపుకోవచ్చు..ఇది వడలు మరింత కరకరలాడటానికి సహాయపడుతుంది. -ఇప్పుడు డీప్ ఫ్రై కోసం స్టవ్ మీద బాండీ పెట్టి ఆయిల్ వేడి చేయాలి. నూనె వేడెక్కిన తర్వాత కొద్దిగా పిండిని తీసుకుని అరచేతిలో చిన్న ఉండలా చేసి మధ్యలో చిన్న రంధ్రం చేయాలి..ఇది వడ సమానంగా వేగడానికి సహాయపడుతుంది. -తయారుచేసిన వడలను వేడి నూనెలో వేసి మీడియం మంటపై రెండు వైపులా బంగారు రంగు వచ్చే వరకు వేయించాలి. -వేయించిన వడలను ఆయిల్ వడగట్టడానికి ఒక ప్లేట్‌లోకి తీసుకోవాలి. అంతే వేడి వేడి క్యాబేజీ వడలు రెడీ. చట్నీ లేదా సాస్ తో వీటిని తింటే బాగుంటుంది.

క్యాబేజీ వడ వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు క్యాబేజీ వడ రుచికరమైన స్నాక్‌గా మాత్రమే కాకుండా అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తుంది. ఇందులో ఉపయోగించే క్యాబేజీ, పప్పులు పోషకాలతో నిండి ఉంటాయి. వాటి వల్ల కలిగే ముఖ్యమైన ప్రయోజనాలు ఇక్కడ చూడండి. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది క్యాబేజీలో ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది జీర్ణక్రియను మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఫైబర్ మలబద్ధకం వంటి సమస్యలను నివారిస్తుంది, ప్రేగు కదలికలను సులభతరం చేస్తుంది. పప్పులలో కూడా ఫైబర్ ఉండటం వల్ల ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది క్యాబేజీలో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది, ఇది శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఇది శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తుంది,వ్యాధులతో పోరాడటానికి సహాయపడుతుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది క్యాబేజీలో ఉండే ఫైబర్,పొటాషియం గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహాయపడతాయి. ఫైబర్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది, తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. బరువు నిర్వహణకు సహాయపడుతుంది క్యాబేజీలో కేలరీలు తక్కువగా ఉంటాయి. ఫైబర్ ఎక్కువగా ఉంటుంది కాబట్టి ఇది బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్న వారికి మంచి ఆహారం. ఫైబర్ కడుపు నిండినట్లుగా ఉంచుతుంది, దీనివల్ల ఎక్కువ ఆహారం తీసుకోవాలనే కోరిక తగ్గుతుంది.

యాంటీఆక్సిడెంట్ లక్షణాలు క్యాబేజీలో సల్ఫోరాఫేన్, ఇతర యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి, ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను నాశనం చేస్తాయి. ఫ్రీ రాడికల్స్ కణాలను దెబ్బతీస్తాయి, దీర్ఘకాలిక వ్యాధులకు కారణమవుతాయి. యాంటీఆక్సిడెంట్లు ఈ నష్టం నుండి శరీరాన్ని రక్షిస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది పప్పులలో ఉండే కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లు, ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిలు హఠాత్తుగా పెరగకుండా నియంత్రించడంలో సహాయపడతాయి. క్యాబేజీలో కూడా తక్కువ గ్లైసెమిక్ సూచిక ఉంటుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడానికి సహాయపడుతుంది.

# సినిమా న్యూస్




# అఖిల్ వెడ్డింగ్ యానివర్సరీ.. స్పెషల్ ఫోటోలు హల్‌చల్!



అక్కినేని యువ హీరో అఖిల్ అక్కినేని, జైనాబ్ రావ్‌డ్జీల తొలి పెళ్లి వార్షికోత్సవం నేడు జూన్ 6న జరుపుకుంటున్నారు. గతేడాది అట్టహాసంగా జరిగిన వీరి పెళ్లి ఫోటోలను అన్నపూర్ణ స్టూడియోస్ సోషల్ మీడియాలో షేర్ చేస్తూ శుభాకాంక్షలు తెలిపింది. ఈ అరుదైన ఫోటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఒకపక్క వైవాహిక జీవితాన్ని ఆస్వాదిస్తూనే, మరోపక్క 'లెనిన్' సినిమాతో బాక్సాఫీస్ వద్ద సందడి చేసేందుకు అఖిల్ సిద్ధమవుతున్నారు. ఆ విశేషాలు ఇప్పుడు చూద్దాం. టాలీవుడ్ మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్‌గా పేరు తెచ్చుకున్న అఖిల్ అక్కినేని, గతేడాది ఓ ఇంటివాడయ్యారు. సరిగ్గా ఏడాది క్రితం అంటే 2025 జూన్ 6న జైనాబ్ రావ్‌డ్జీని ఆయన పెళ్లాడారు. నేటితో వీరి వివాహ బంధానికి ఏడాది పూర్తయిన సందర్భంగా అన్నపూర్ణ స్టూడియోస్ వారు "విషింగ్ అఖిల్ అండ్ జైనాబ్ ఏ హ్యాపీ వెడ్డింగ్ యానివర్సరీ" అంటూ క్యూట్ ఫోటోలను షేర్ చేశారు. ఈ ఫోటోలు చూసిన అక్కినేని ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. అఖిల్-జైనాబ్‌ల పెళ్లి గతేడాది జూబ్లీహిల్స్‌లోని నాగార్జున నివాసంలో అత్యంత వైభవంగా జరిగింది. సినీ, రాజకీయ ప్రముఖులు హాజరైన ఈ వేడుక అప్పట్లో హాట్ టాపిక్‌గా నిలిచింది. ఇక ఇరు కుటుంబ సభ్యులు, సన్నిహితుల సమక్షంలో జరిగిన ఈ గ్రాండ్ వెడ్డింగ్ ఫోటోలు ఇప్పుడు మళ్ళీ నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. అభిమానులు సోషల్ మీడియా వేదికగా ఈ జంటకు పెద్ద ఎత్తున విషెస్ తెలియజేస్తున్నారు.

వ్యక్తిగత జీవితంలో సంతోషంగా ఉన్న అఖిల్, వృత్తిపరంగా కూడా దూసుకుపోతున్నారు. ఆయన హీరోగా మురళీ కిశోర్ అబ్బూరు దర్శకత్వంలో 'లెనిన్' అనే పవర్‌ఫుల్ మూవీ రూపొందుతోంది. ఇక ఇందులో అఖిల్ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ పూర్తయింది. ఈ నెలాఖరున అంటే జూన్ 26న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. తమన్ మ్యూజిక్ మ్యాజిక్: 'లెనిన్' సినిమాకు ఎస్.ఎస్. తమన్ సంగీతాన్ని అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రంలోని పాటలకు ఆడియన్స్ నుంచి అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాను అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో నాగార్జున, సూర్యదేవర నాగవంశీ కలిసి నిర్మిస్తున్నారు. ఇక వెడ్డింగ్ యానివర్సరీ సెలబ్రేషన్స్ ముగియగానే అఖిల్ తన సినిమా ప్రమోషన్లతో బిజీ కానున్నారు. వైవాహిక జీవితంలో మొదటి సంవత్సరాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న అఖిల్-జైనాబ్ దంపతులకు మనమూ శుభాకాంక్షలు తెలుపుదాం. పెళ్లి తర్వాత వస్తున్న అఖిల్ మొదటి సినిమా 'లెనిన్' బాక్సాఫీస్ వద్ద ఘనవిజయం సాధించాలని, అక్కినేని అభిమానులకు మంచి ట్రీట్ ఇవ్వాలని కోరుకుందాం. జూన్ 26న థియేటర్లలో ఈ సినిమా ఎలాంటి మ్యాజిక్ చేస్తుందో చూడాలి.

# నైజాంలో తొలి రెండు రోజులు.. 'పెద్ది' సంగతేంటి?



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సనా దర్శకత్వంలో తెరకెక్కిన పెద్ది మూవీ బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లతో దూసుకెళ్తోంది. విలేజ్ స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ లో రూపొందిన ఆ చిత్రం విడుదలైన తొలి రెండు రోజుల్లోనే నైజాం ప్రాంతంలో అదిరిపోయే కలెక్షన్లు సాధించింది. ముఖ్యంగా మాస్ ప్రేక్షకుల నుంచి వస్తున్న రెస్పాన్స్ తో సినిమా కలెక్షన్లు సాలిడ్ గా కొనసాగుతున్నాయి. జూన్ 4వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చిన పెద్దిపై విడుదలకు ముందే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆ అంచనాలకు తగ్గట్టుగానే తొలి రోజు స్ట్రాంగ్ ఓపెనింగ్స్ సాధించిన ఆ మూవీ.. రెండో రోజు కూడా మంచి వసూళ్లను సొంతం చేసుకుంది. ట్రేడ్ పండితుల సమాచారం ప్రకారం.. నైజాం ప్రాంతంలో తొలి రోజు రూ.18.32 కోట్ల షేర్ సాధించిన ఆ సినిమా, రెండో రోజు కూడా సాలిడ్ వసూళు రాబట్టింది. దీంతో రెండు రోజుల ముగిసేసరికి పెద్ది నైజాం షేర్ సుమారు రూ.26 కోట్ల మార్క్ ను అందుకుంది. ఆ వసూళ్లతో మహేష్ బాబు నటించిన గుంటూరు కారం సినిమా రెండు రోజుల షేర్ రికార్డును అధిగమించినట్లు తెలుస్తోంది. గుంటూరు కారం నైజాంలో తొలి రెండు రోజుల్లో సాధించిన రూ.25 కోట్లు షేర్ కంటే పెద్ది మెరుగైన వసూళ్లు నమోదు చేయడం విశేషం. అయితే నైజాం ప్రాంతంలో తొలి రెండు రోజుల అత్యధిక షేర్ సాధించిన సినిమాల జాబితాలో పెద్ది ఇంకా టాప్ ప్లేసెస్ లో లేకపోయినా, మంచి స్థానం సంపాదించింది. ప్రస్తుతం ఆ లిస్ట్ లో ఆర్ఆర్ఆర్, పుష్ప 2, సలార్, కల్కి 2898 ఏడీ, దేవర, ఓజీ వంటి భారీ చిత్రాలు ముందంజలో ఉన్నాయి. వాటి తర్వాత స్థానాల్లో నిలిచిన చిత్రాల్లో పెద్ది కూడా ఒకటిగా నిలవడం చిత్ర యూనిట్ కు ఊరటనిచ్చే అంశంగా చెప్పొచ్చు. మరోవైపు పెద్ది సినిమాకు కోస్తాంధ్ర బ్యాక్ డ్రాప్ లో సాగిన స్టోరీ, విలేజ్ ఎన్విరాన్మెంట్, స్పోర్ట్స్ ఎలిమెంట్స్ ప్రధాన ఆకర్షణలుగా నిలిచాయి. ముఖ్యంగా రామ్ చరణ్ పాత్ర ప్రేక్షకులు బాగా యాక్సెప్ట్ చేశారని చెప్పాలి. మాస్ ఎలిమెంట్స్ తో పాటు ఎమోషన్స్ కూడా సినిమాకు ప్లస్ అయ్యాయి. పెద్దిలో బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటించగా, కన్నడ స్టార్ శివరాజ్ కుమార్ కీలక పాత్ర పోషించారు. జగపతి బాబు, దివ్యేందు శర్మ, ఉపేంద్ర లిమాయే, కృతి శెట్టి, జాన్ విజయ్, చమ్మక్ చంద్ర తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో కనిపించారు. సంగీత దిగ్గజం ఏఆర్ రెహమాన్ అందించిన సంగీతం, ఆర్. రత్నవేలు సినిమాటోగ్రఫీ మూవీకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వీకెండ్ హాలీడేస్ కూడా కలిసి వస్తుండటంతో పెద్ది వసూళు మరింత పెరిగే అవకాశం ఉందని చెప్పాలి. ఇప్పటికే నైజాంలో మంచి ఓపెనింగ్స్ అందుకున్న ఆ చిత్రం.. ఫుల్ రన్ లో ఎలాంటి వసూళ్లు సాధిస్తుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతానికి మాత్రం పెద్ది తన బాక్సాఫీస్ జర్నీ స్ట్రాంగ్ గా కొనసాగిస్తున్నట్లు అర్థమవుతోంది.

# గ్లామర్ రోల్స్.. అసలు జాన్వీ ఒపీనియన్ ఏంటి?



బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ టాలీవుడ్ లో వరుస అవకాశాలు అందుకుంటున్నప్పటికీ, ఆమె చేస్తున్న పాత్రలపై సోషల్ మీడియాలో ఆసక్తికర చర్చ సాగుతోంది. స్టార్ హీరోల సరసన నటిస్తున్నా, తన టాలెంట్ ను ప్రూవ్ చేసుకునే రేంజ్ లో రోల్స్ మాత్రం రావడం లేదని కొందరు సినీ అభిమానులు అభిప్రాయపడుతున్నారు. రీసెంట్ గా రిలీజైన పెద్ది చిత్రంలో జాన్వీ పోషించిన అచ్చియమ్మ పాత్రపై మిక్స్ డ్ రెస్పాన్స్ వస్తోంది. నిజానికి రామ్ చరణ్ తో ఆమె జోడీపై భారీ అంచనాలు నెలకొన్నాయి. దర్శకుడు స్ట్రాంగ్ రోల్ ఇచ్చి ఉంటారని అభిమానులు భావించారు. అయితే సినిమా విడుదలైన తర్వాత, జాన్వీ పాత్రకు కథలో పెద్దగా ప్రాధాన్యం లేదనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ముఖ్యంగా ఆమెను ఎక్కువగా గ్లామర్ యాంగిల్ లోనే చూపించారని సోషల్ మీడియాలో పలువురు కామెంట్లు చేస్తున్నారు. ఇది మొదటిసారి కాదని నెటిజన్లు గుర్తు చేస్తున్నారు. టాలీవుడ్ లో ఆమె తొలి చిత్రం దేవరలోనూ జాన్వీ పాత్ర లిమిటెడ్ గా ఉందని అప్పట్లో విమర్శలు వచ్చాయి. తంగం పాత్రలో కనిపించిన ఆమెకు కథలో చెప్పుకోదగ్గ స్కోప్ లేకపోవడం, కొన్ని సీన్స్, పాటలకు మాత్రమే పరిమితం కావడం అప్పట్లోనూ చర్చనీయాంశమైంది. దీంతో తెలుగులో ఇప్పటివరకు చేసిన రెండు సినిమాల్లోనూ యాక్టింగ్ కు అవకాశమున్న పాత్రలు దక్కలేదనే అభిప్రాయం ఫ్యాన్స్ లో వ్యక్తమవుతోంది. స్ట్రాంగ్ రోల్స్ దక్కితే ఆమెలోని అసలు టాలెంట్ బయటపడుతుందనే భావన వినిపిస్తోంది. అదే సమయంలో జాన్వీ కపూర్ కు సంబంధించిన ఓ పాత వీడియో సోషల్ మీడియాలో ఫుల్ గా వైరల్ అవుతోంది. ఆ వీడియోలో స్క్రీన్ పై తనను ఎలా ప్రెజెంట్ చేయాలనేది దర్శకుడు, సినిమాటోగ్రాఫర్ దే నిర్ణయమని ఆమె చెప్పినట్లు కనిపిస్తోంది. "డైరెక్టర్ లేదా డీవోపీ కెమెరాను ఎలా ఉపయోగించాలనుకుంటారనేది వారిదే ప్లాన్.

# మృణాల్.. ప్లాన్ మార్చాల్సిందేనా?



టీవీ యాక్ట్రెస్ గా కెరీర్ ప్రారంభించి, ప్రస్తుతం బాలీవుడ్ తోపాటు టాలీవుడ్ లోనూ స్టార్ హీరోయిన్ గా గుర్తింపు పొందిన మృణాల్ ఠాకూర్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారారు. అందానికి, అభినయానికి ఈక్వెల్ ఇంపార్టెన్స్ ఇస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఆమె.. ఇప్పుడు సినిమాల సెలెక్షన్ విషయంలో మరింత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. అయితే మృణాల్ 2014లో మరాఠీ చిత్రం విట్టి దండుతో సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు. అనంతరం 2018లో విడుదలైన లవ్ సోనియా చిత్రంలో ప్రధాన పాత్ర పోషించి విమర్శకుల ప్రశంసలు అందుకున్నారు. ఆ తర్వాత సూపర్ 30, బాట్లా హౌస్, తూఫాన్, జెర్సీ, ధమాకా, పిప్పా వంటి చిత్రాలతో బాలీవుడ్ లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. కానీ మృణాల్ కు అసలైన స్టార్ డమ్ ను తీసుకొచ్చింది టాలీవుడ్ నే అని చెప్పాలి. 2022లో విడుదలైన సీతారామంలో సీతామహాలక్ష్మి పాత్రలో ఆమె యాక్టింగ్ ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంది. ఆ చిత్రం భారీ విజయాన్ని సాధించడంతో తెలుగు ప్రేక్షకులకు మృణాల్ ఎంతో దగ్గరయ్యారు. అనంతరం నాని హీరోగా వచ్చిన హాయ్ నాన్నలో కూడా తన పాత్రలో మెప్పించి మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నారు.

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma